
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 13, జూన్ 2024 | 16 పేజీలు

## దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం

మున్నేరువాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి

16వ పేజీలో...






# అభివృద్ధిలో ఖమ్మం జిల్లాను అగ్రగామిగా ఉంచాలి

**సాగు నీటిపారుదల,విద్యాశాఖల ప్రగతి సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి**

**సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి**

ఖమ్మంబ్యూరో, ప్రభాతవార్త:
సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇందన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో సాగు నీటిపారుదల, విద్యాశాఖల ప్రగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ,హౌజింగ్ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యుల రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచంతో పోటిపడే విధంగా ఖమ్మం జిల్లాను అద్భుతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలన్నారు.

2వ పేజీలో...

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం భట్టి



**కరెంటు మంచిగా వస్తుందా?**

**6 గ్యారంటీల్లో ఐదు అమలు చేశాం ఎలా ఉన్నాయి ?**

**బస్సుల్లో ప్రయాణించి, మహిళలతో ముచ్చటించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం**

ఖమ్మం, జూన్ 12, ప్రభాతవార్త:
కరెంటు మంచిగా వస్తుందా..? ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం

2లో...

## తెరుచుకున్న సర్కార్ బడులు

8లో..

బడిబాటలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా



2వ పేజీలో...

## గొర్రెల యూనిట్లు మింగిన ఘరానాదొంగలెవరు

రూ.32కోట్లు ఎవరి ఖాతాకి చేరాయి

పశువైద్యాధికారులే సూత్రధారులా

## భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ.1,68,54,129

9లో...














7వ పేజీలో...

## పిలిచి ప్రాణం తీసిన ప్రభుత్వ వైద్యులు..?

కొణిజర్ల ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలలో విద్యుత్ మరమ్మతులు చేస్తూ యువకుడు మృతి




# ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉద్యోగులు పారదర్శకంగా, జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. వ్యవసాయ ఆధారితమైన ఖమ్మం జిల్లాలో వ్యవసాయాన్ని బలోపేతం చేసుకోవడం వల్ల ఆర్థిక వనరులు పెరుగుతాయన్నారు. వ్యవసాయానికి కావాల్సిన సాగునీరు అందించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతి, వాటికి కావాల్సిన నిధులు, పూర్తయ్యే గడువును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, ఎన్ఎస్పీ కెనాల్స్, సీతారామ ప్రాజెక్ట్ మద్యతరహా, చిన్న తరహా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి క్యాలెండరు తయారుచేసుకొని ఆ ప్రణాళిక ప్రకారంగా ముందుగా వెళ్లాలన్నారు. మొదటగా ఆరు నెలలో పూర్తయ్యే ప్రాజెక్టులు, ఏడాదిలోపు పూర్తయ్యే ప్రాజెక్టులు, రెండు సంవత్సరాల్లో పూర్తి చేసుకునే ప్రాజెక్టులకు సంబంధించి క్యాలెండర్ తయారు చేసుకుని నిర్ణిత గడువులోగా పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకొని పనిచేయాలన్నారు.

జిల్లాలో కొన్నిచోట్ల చిన్న తరహా సాగునీటి ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఉన్నప్పటికి ఇప్పటికి పనులు మొదలు కానీ ప్రాజెక్టుల పనులను సత్వరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నుంచి వృదాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకొని సద్వినియోగం చేసుకొని వాడుకునే విధంగా సాగునీటి పారుదలశాఖ అధికారుల పనితీరు ఉండాలన్నారు. ప్రభుత్వం విద్యపైన ప్రత్యేక దృష్టి పెట్టినటులన ఉపముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఎంత అవసరమైతే అంత నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రభుత్వ పాఠశాలల పున: ప్రారంభమైన మొదటిరోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చింది ఈ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మాణం చేయడానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ దేశానికి ఒక మోడల్‌గా అద్భుతంగా నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణం కొరకు రెవిన్యూ అధికారులు వెంటనే భూములను గుర్తించాలన్నారు. ఏడాదిలోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు




ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ శాఖల ద్వారా అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్ సంఖ్యను మరో వందకు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సమీక్షలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల సమస్యలను అధిగమించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అగ్రిమెంట్ ప్రకారం పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యకు ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. అన్నిప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు.

రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరుకు సంబంధించి 20కోట్ల ఖర్చుతో 18వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించవచ్చున్నారు. సీజన్‌లో ప్రస్తుతమున్న సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు చిన్న చిన్న పనులు పూర్తిస్థాయిలో చేసి వాటి పూర్తి సామర్థ్యంతో చిట్ట చివరి ఆయకట్టుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి విద్యాశాఖలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలచే పాఠశాల అభివృద్ధి పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరిగేలా చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఉపముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, డిఇఓ సోమశేఖరశర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల యూనిట్లు మింగిన ఘరానాదొంగలెవరు

**సత్తుపల్లి-ప్రభాతవార్త**

గొర్రెల యూనిట్ల గోల్‌మాల్ వ్యవహారంలో, ప్రజాధనాన్ని భోంచేసిన ఘరానాదొంగలెవరో నిగ్గు తేల్చేదిశగా విచారణ ముమ్మరం కానున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. వ్యవహారం ముఖ్యమంత్రి దాకా చేరడంతో నిఘా వర్గాలు అత్యంత రహస్యంగా కూపీలాగుతున్నట్లు తెలుస్తున్నది. ఏకంగా రూ.32కోట్ల ప్రభుత్వ సొమ్ములు పక్కదారి పట్టినందున కేసుకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడిందనే చెప్పాలి. ఈ ఎపిసోడ్ మొత్తాన్నీ గమనిస్తే, ఆద్యంతం నిబంధనల ఉల్లంఘనే కనిపిస్తుంది. ఒక్క సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోనే ఇంత పెద్ద సంఖ్యలో పేద యాదవ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి గొర్రెల యూనిట్లు ఇవ్వడమంటే నాటి ప్రభుత్వాన్ని అభినందించి తీరాల్సిందే. కావాల్సినంత మంజూరీ అయితే తెచ్చారు గానీ, దాన్ని సద్వినియోగపరచడంలో యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. తొలిదశలో లబ్ధిదారుల ఎంపిక వరకూ పద్ధతిగానే నడిచింది. అదిగో అక్కడినుంచీ దోపిడీ కుట్రకి బాటలు పడ్డాయి. లబ్ధిదారులను హైజాక్ చేసే ప్రణాళిక సిద్ధమైంది. ఒకరిద్దరు దళారీలు పుట్టుకొచ్చారు. నిజానికి ఈ లబ్ధిని పొందగోరే బెనిఫిషరీస్ తమ వాటాధనం కింద రూ.31250 లు కడితే, ప్రభుత్వం రూ.93750లు జతచేసి మొత్తం రూ.125000లను సమకూర్చుతారనే విషయాన్ని ఇంతకుముందే చెప్పాం. అంటే 25:75 శాతపు నిష్పత్తి అన్నమాట. దీని విధివిధానాలు ఇలా ఉండగా, దళారీలు తమ చాకచక్యాన్ని చూపించి, ఎవరైతే పథకానికి ఎంపికకాబడ్డారో వాళ్ళందరినీ వ్యక్తిగతంగా ప్రసన్నం చేసుకుని, అక్రమాలకు టెంకాయ కొట్టారు. లబ్ధిదారు వాటా రూ.31250 లను పేదవాళ్ళంతా ఎలాగూ కట్టలేరు. దీన్ని సానుకూలంగా మార్చుకున్న దళారీలు వాళ్ళలోని అనేకమంది లబ్ధిదారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. "మీరు కట్టాల్సిన వాటా కూడా మేమే కడదాం. యూనిట్లు వచ్చాక మీకు అందులో కొంత పర్సంటేజ్‌ని గుడ్‌విల్‌గా ఇస్తాం" అనే షరతులతో లబ్ధిదారు వాటాధనాన్నంతా ఈ దళారీలే డిడి తీశారు. ఇది మొదటి అడుగు. ఇక రెండవ దశ ఏమంటే., ప్రభుత్వం ఇచ్చే వాటా మంజూరు కాగానే, గొర్రెల యూనిట్ల కొనుగోలు ఉంటుంది. దీన్నెలా పూర్తిచేయాలని నిబంధనలు చెబుతున్నాయంటే, ఆంధ్రాలోని అన్నవరం-తుని ప్రాంతాల్లో ఉండే గొర్రెల విక్రయదారుల వద్దనుంచి, లబ్ధిదారుకి నచ్చిన శాల్తీలు ఎంపిక చేసుకుంటారు. పేమెంట్ మొత్తం అంటే యూనిట్‌కి రూ.125000లు నేరుగా అమ్మకందారుల బ్యాంకు ఖాతాకే జమ కాబడతాయి. కానీ ఇక్కడ జరిగిందేంటంటే., అసలు ఈ రూ.32కోట్ల ప్రభుత్వ ధనంతో ఏఒక్క గొర్రెని కూడా కొనలేదు. ఐతే డబ్బు మొత్తం ఎవరైతే ఆంధ్రా విక్రయదారుకి వెళితే వాళ్ళనుంచి తమ ముడుపులు తీసుకోవడం కష్టం కాబట్టి, సత్తుపల్లి నియోజకవర్గంలోని "ఓఆబాలగోపాలకృష్ణుణ్ణి" నకిలీ గొర్రెల అమ్మకందారుగా మేకప్ చేశారు. ఇంకేముంది ఆడింది ఆట పాడింది పాట. ఇన్నికోట్ల ధనమంతా ఈ బోగస్ వి క్రయయదారు ఖాతాకే మళ్ళించారు. చెప్పడం మరిచాం., ఈ కృష్ణుడి పేరుతో ఆంధ్రాలో బ్యాంకు అకౌంట్లు కూడా తెరిచారండోయ్. తెలంగాణా సర్కార్ ఖజానా నుంచి కోటానుకోట్ల పేదల సొమ్ము ఈ బాలుడి దొంగ ఖాతాకే చేరిపోయాయి. ముఠాసభ్యులంతా కలిసి డ్రా చేసుకుని మేసేశారు. ఐతే దొంగతనమెప్పుడూ గుట్టుగా ఉండదు కదా. ఎక్కడో ఓచోట ఎప్పుడో అప్పుడు వీధిన పడకమానదు. ఇక్కడా అదే జరిగి ంది. దోచుకున్న డబ్బుని వాటాలు పంచుకునే విషయంలో దళారీల మధ్యన మనస్పర్థలు పొడసూపాయి. దీంతో వేంసూరు మండలానికి చెంచిన ఒక దళారీ ఆగ్రహో దగ్ధుడయ్యాడు. సమానంగా పంచితే పంచండి లేకపోతే మీ బండారమంతా బయటపెడతానంటూ గోల చేయడంతో గుట్టురట్టయి పోయి ంది. అవినీతి జరిగిందనడానికి ఈ దళారీ వ్యవహారంలోనే ఒక చక్కని ఉదాహరణ కనిపించింది. రేపొద్దున్న విచారణ జరుగుతున్న ప్పుడు ఇదే పాయింట్ మాత్రం వెటర్నరీ దొంగలకు ఉరితాడవుతుంది. అదేంటంటే వాటా ల పంపకంలో బేదాభిప్రాయాలు వచ్చిన సందర్భగా ఈ దొంగ గొర్రెల విక్ర య కృష్ణుడి ఖాతానుంచి రూ.18లక్షలకు పైగా నగదు బదిలీ జరిగినట్లు అదే దళారీ ప్రభాతవార్తకు వెల్లడించడం జరిగింది. ఇంతపెద్దమొత్తంలో డబ్బుని ఎందుకు బదిలీచేశావని ప్రశ్నిస్తే, తాను అప్పుగా ఇచ్చానని అడ్డంగా బొం కడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. పైగా తాను నిరుపేదనని ఒకపక్క చెబుతూ ఇన్ని లక్షల రూపాయలను అప్పుగా ఎలా ఇస్తాడో విచారణాధికారులే తేల్చాల్సి ఉన్నది. ఇంతకీ ఈ దొంగతనాలకు సూత్రధారులుకొందరు వెటర్నరీ అధికా రులే అనే ఆరోపణలు రోజురోజుకీ బలపడుతున్నాయి. ఇన్నికోట్ల ప్రజాధనా న్ని వాళ్ళే మింగేసినట్లు స్పష్టంగా కనిపిస్తుండగా సమగ్ర విచారణ జరిగితే అన్నీ బయటికొస్తాయి.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎలా ఉంది ? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసి బస్సులో ప్రయాణం చేశారు..? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాథపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులు పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది. నాగులవంచ గ్రామనికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ బడి గుడి పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి. ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోందని సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టిక్కెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నదని కొత్తగా 300పైగా బస్సులు కొనుగోలు చేశారన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణీకుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావాల్సిన అవసరం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్నా ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళలకు అర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రాష్ట్రంలో 92శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్‌లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ప్రతి నెలా రూ.300కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసికి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతుందని అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసి విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతుందని గత ప్రభుత్వంలో ఆర్టీసి ఉంటుందా..? మూసివేస్తారా...? అమ్మివేస్తారా..? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని, ఆర్టీసి అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయని అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశామని తెలిపారు. ఆర్టీసీకి ఉన్న అప్పులపై వడ్డీరేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ రూట్లలో బస్సుల అవసరం ఉన్నాయా కూడా సర్వే చేయిస్తున్నామన్నా ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోవైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డిసిసిబి పాలక మండలి సమావేశం

**కొత్త అధ్యక్షుడి ఎన్నిక ప్రతిపాదన ఎజెండాలో ఉంటుందా...!**

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

డిసిసిబి పాలక మండలి సమావేశం నేడు జరగనుంది. డిసిసిబి డైరెక్టర్లకు ప్రస్తుత చైర్మన్ మద్య సామరస్యం కొరవడి ఇటీవల వరుసగా పాలకమండలి వార్తల్లోకి ఎక్కుతోంది. ఇటీవల ఏర్పాటు చేసిన పాలక మండలి సమావేశాన్ని డిసిసిబి డైరెక్టర్లు బహిష్కరించడం చర్చనీయాంశమైంది. డిసిసిబి అధ్యక్షులు కూరాకుల నాగభూషణం పదవి నుండి దిగిపోయిన తర్వాత ఉపాధ్యక్షులుగా ఉన్న దొండపాటి వెంకటేశ్వరరావును అధ్యక్షుడి స్థానంలోఉంచారు. అయితే ఆయనను కొంతకాలం కొనసాగించినప్పటికి డైరెక్టర్లలో దాదాపు అందరూ పూర్తిస్థాయి అధ్యక్షుడిని ఎన్నుకోవాలని కోరుతున్నారు. పూర్తిస్థాయి అధ్యక్షుడు ఎన్నుకునేందుకు వీలుగా పాలకమండలి సమావేశంలో తీర్మానం పెట్టాలని డైరెక్టర్లంతా సంతకాలు చేసి ప్రస్తుత అధ్యక్షుడికి ఇచ్చినప్పటికి ఆయన ఆ అంశాన్ని సమావేశ ఏజెండాలో చేర్చకపోవడంతో వివాదం నెలకొంది. ఈ కారణంగానే ఇటీవల ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశాన్ని డైరెక్టర్లంతా బహిష్కరించారు. మళ్లీ జరగబోయే సమావేశంలోనైనా ఏజెండాలో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు వీలుగా తీర్మానం చేసే అంశాన్ని చేర్చితేనే తాము సమావేశానికి హాజరవుతామని లేకుంటే మళ్లీ బహిష్కరిస్తామని డైరెక్టర్లు ప్రకటించారు.కాగా నేడు కౌన్సిల్



సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశంలో ఎజెండా అంశాల్లో డైరెక్టర్లు కోరుకున్న విధంగా కొత్త అధ్యక్షుడు ఎన్నికకు సంబంధించి తీర్మానించే అంశం ఎజెండా అంశాల్లో పెడతారా లేదా పెట్టకుంటే మళ్లీ డైరెక్టర్లు బహిష్కరిస్తారా అనే విషయం నేడు తేలనుంది. ఒక వేళ డైరెక్లర్లు సమావేశాన్ని నేడు కూడా బహిష్కరిస్తే, సహకార చట్టం ప్రకారం పాలక మండలి రద్దయ్యే అవకాశం ఉందని కొందరు అంటున్నారు. మొత్తం మీద నేడు పాలక మండలికి సంబంధించి కీలకమైన సమావేశంగా చెప్పవచ్చు. మరో పక్క వ్యవసాయ ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో రైతులు రుణాలుపెంచే అంశంపై ప్రధానమైన చర్చ జరగాల్సి ఉంది. ఈ తరుణంలో డిసిసిబిలో అధ్యక్షుడితో డైరెక్టర్లకు గిట్టని పరిస్థితులు ఏర్పడడం రైతులపై ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

-ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఏలా ఉంది...? -మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయిస్తాం...

-బలహీనవర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి...-6గ్యారంటీల్లో 5అమలు చేశాం...

-బీఆర్ఎస్ నేతలు కళ్ళు లేని కబోదుల్లా మాట్లాడుతున్నారు...-ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీ వేతనాలు

-బస్సులో ప్రయాణించి మహిళలతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం భట్టి

**చింతకాని,జూన్ 12, ప్రభాతవార్త :** మహిళలు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కరెంటు మంచిగా వస్తుందా..? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఏలా ఉంది..? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారంటూ...? డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి చింతకాని మండలం జగన్నాధపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం



చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయానించడం అందరి దృష్టిని ఆకర్షించింది. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ బడి, గుడి, పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్ళడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి. ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోందని వారు సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈక్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ... డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నది. కొత్తగా 300లు పైగా



బస్సులు కొనుగోలు చేశారు. అంతే కాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నది. భట్టి విక్రమార్క అన్నారు. సీతారామ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణీకుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావాల్సిన అవసరం ఏర్పడుతున్నది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వలక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో 92శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్‌లో పాతర్లపాడు గ్రామానికి వెళ్ళే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఎన్నికలలో ఇచ్చిన 6హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించామన్నారు. ప్రతి నెల రూ. 300లకోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నదన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతున్నది. గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా..? మూసివేస్తారా..? అమ్మివేస్తారా...? ప్రతి నెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదు. ఆర్టీసీ అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయి. అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశామని తెలిపారు. ఆర్టీసీ ఉన్న అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నాము. బీఆర్ఎస్



నాయకులు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ఇష్టం లేనట్లుగా ఉంది. అందుకే ఉచిత ఆర్టీసీ బస్సు పథకం నడవదంటూ వ్యాఖ్యాలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ఈ రూట్లల్లో బస్సుల అవసరం ఉన్నాయా..? కూడా సర్వే చేయిస్తున్నాము. గత పాలకులు రూ. 7లక్షల కోట్లు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి మా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతి నెల 15 తర్వాతనే వేతనాలు ఇచ్చేది. మేము అధికారంలోకి వచ్చిన 2నెలల్లోనే ఉద్యోగులకు 1వ తేదీన వేతనాలు ఇస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన 6గ్యారంటీలలో 5గ్యారంటీలను ఇప్పటికే అమలు చేస్తున్న వాటి ద్వారా కోట్ల మంది ప్రజలు లబ్ధిపొందుతున్నారు. ఇది బీఆర్ఎస్ నాయకుల కంటికి కనబడటం లేనట్టుంది. కళ్ళు లేని కబోదులుగా మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య తదితరులు పాల్గొన్నారు.


## నేరాలు-దారుణాలు

### పోరాడితే పొమ్మన్నారు- అర్ధనగ్నంగా 104 ఉద్యోగి నిరసన





**కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:** హక్కుల కోసం పోరాడితే అణగదొక్కుతున్నారని 104 ఉద్యోగి వినూత్న నిరసనకు దిగారు. అరగుండు, అరమీసం, అర్ధనగ్నంతో పాటు నల్లబ్యాడ్జిని చూపుతు కొత్తగూడెంలో నిరసనను తెలియజేస్తున్నారు. 104లో 2008 నుంచి సుమారు 16 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కే.శంకర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యాక్టివ్ రోల్ పోషిస్తున్నాడు. ఈ క్రమంలో 2016 నుంచి 2018 వరకు 104



ఉద్యోగులకు రావాల్సిన ఈఎస్ఐ, పీఎఫ్ రూ.90 లక్షలు విధులు మళ్లింపు చేస్తున్నారని, 104 కార్మికులకు అన్యాయం జరుగుతుందని 2022లో ఉద్యమించి నిధులు ఉద్యోగులకు మళ్లించారు. ఈ ఉద్యమ ఫలితంగా శంకర్‌ను డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. అనంతరం ఐదు నెలల జీతభత్యాలు కానీ అందలేదని బడ్జెట్‌లో రూ.80 లక్షలు ఉంచుకుని జీతాలు ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించినందుకు తనపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఉద్యోగం నుంచి టర్మినేట్ చేపించారని వాపోయాడు. ఈ అంశంపై గత కలెక్టర్ అనుదీప్ వద్దకు వెళ్తే న్యాయం చేయమని కోరగా నువ్వు ట్రబుల్ మేకర్ అని విచిత్రమైన సమాధానం చెప్పారని వాపోయాడు శంకర్. దీనికి నిరసనగా ఎనిమిది రోజుల పాదయాత్ర చేసినా ఫలితం లేదని ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదని శంకర్ అంటున్నారు. అనంతరం ఈ అంశంపై హెల్త్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా శంకర్ తక్షణమే తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ పట్టించుకున్న పాపానపోలేదని తన బాధని మొరపెట్టుకున్నాడు.

### ముందస్తుగా గొత్తికోయ గుంపులో హెల్త్ క్యాంప్

**ఆళ్లపల్లి జూన్12 ప్రభాతవార్త:** మండలంలో వర్షాకాలం మొదటి దశలోనే సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు వైద్యధికారి రేవంత్ ఎంపీపి కొండ్రు మంజుభార్గవి ఎంపీఓ శ్రీనువాస్ గొత్తికోయలు వ్యవసాయం చేసుకునే పంట చేనులవద్దే జీవనం కొనసాగించేవారిని వారి కుటుంబాల ఆరోగ్యపరిస్థితులు కోసం వ్యాదులు సంబవించకుండా ముందుస్తుగా బుదవారం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వారికి ఎటువంటి జ్వరాలు రాలేదని వారన్నారు.ఏమైనా వ్యాదులు సంబవిస్తే ప్రభుత్వ వైద్యశాలను రావాలని వారన్నారు.

# నియోకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా....

- కొదుమూరు వందనం లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ. 25కోట్లు మంజూరు- ఇల్లు లేని పేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు

- రూ. 4కోట్లతో వందనం గ్రామంలో రోడ్డు పనులకు శంకుస్థాపన- వారంతో 2రోజులు నియోజకవర్గంలో పర్యటిస్తా....

## డిప్యూటీ సీఎం భట్టి

**చింతకాని, జూన్ 12, ప్రభాతవార్త :** ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుని మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బుధవారం మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం వందనం గ్రామంలో రూ. 4కోట్లతో వందనం పుట్టకోట గ్రామాల మధ్యన బీటీ రోడ్డు నిర్మాణానికి వందనం గ్రామం వద్ద శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... చింతకాని మండలం రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించడానికి రూ. 25కోట్లతో కోదుమూరు, వందనం లిఫ్ట్ ఇరిగేషన్



ప్రాజెక్టును మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్ఎస్పీఎల్ నీళ్ళ ద్వారా రైతుల పొలాల్లో ఈ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుందని వెల్లడించారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు త్వరలోనే టెండర్లు పిలువనున్నట్లు



వెల్లడించారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. వారంలో 2రోజులు మధిర నియోజకవర్గంలో పర్యటన చేసి అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తామని పేర్కొన్నారు. మిగతా 5రోజులు మధిర శాసన సభ్యుడిగా డిప్యూటీ సీఎంగా రాష్ట్ర పాలనలో భాగస్వామ్యం అవుతాడు మిగత జిల్లాల్లో పర్యటిస్తూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని తెలిపారు. అనంతరం రూ. 2కోట్ల 70లక్షలతో చింతకాని మండలం రెపల్లెవాడ నుంచి ఎన్ఎస్పీ కెనాల్, రూ. 5కోట్ల 60లక్షలతో రేపల్లెవాడ నుంచి నేరడ, రూ. 6కోట్లతో పాతర్లపాడు నుండి గోవిందపురం వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నిర్దేశిత గడువులోగా ఈ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎంపీపీ పూర్ణయ్య, కాంగ్రెస్ నాయకులు అంబటి, కూరపాటి కిషోర్, మడిపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, ఆవుల నాగేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఐటిఐ ప్రవేశాల ధరఖాస్తుల గడువు పొడిగింపు

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త):

2024 -2025 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో ప్రవేశాల కొరకు ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని ప్రభుత్వ ఆశ్రమ పారిశ్రామిక శిక్షణ సంస్థ కృష్ణసాగర్ ప్రిన్సిపల్ లక్ష్మణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఐటిఐ.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ నందు ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేసుకోవాలని అభ్యర్థులు 10వ తరగతి పాసై 01.08.2024 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని ఆయన అన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో సంబురాలు

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :



ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా నాలుగవ సారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం భద్రాచలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూనవరం రోడ్డులోని ఎన్టీఆర్ బొమ్మకు పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకుని మొక్కులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ఆంధ్రకు రౌడీ పాలనను అంతమొందించి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడే ఎన్డీఏ కూటని అధికారంలోకి రావడం హర్షణీయమన్నారు. పోలవరం, అమరావతి అమరావతి త్వరిత గతిన పూర్తి చేసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారాం, కంభంపాటి సురేష్‌కుమార్, కోనేరు రాము, అబినేని శ్రీనివాస్, అడుసుమిల్లి జగదీష్, తాళ్ళూరి చిట్టిబాబు, పోటు వెంకటేశ్వర్లు, నూతల పాటిదాసయ్య, కొడాలి చంటి, రాఘవ, రేపాక రాంబాబు, దుక్కిపాటి ప్రకాష్‌రావు, కొండవీటి అశోక్, ఫణి, ఉదయ్‌కుమార్, చల్లగుండ్ల నాగేశ్వరరావు పల్లింటి దేశప్ప, పరిమి సోమశేఖర్, నాగరాజు, వెంగమాంబ, సుబ్బారావు, గున్నం రమేష్, కృష్ణమోహన్, దారపునేని కృష్ణ, కొండవీటి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :



భద్రాచలం మండలంలో జగదీష్ కాలనీలో మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, నోట్‌పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య, హెచ్ఎం ఎస్.ఎన్.వీ.రాజా, శ్రీనివాసరావు, మండల నాయకులు రత్నం రమాకాంత్, పెద్దినేని శ్రీనివాస్, తాళ్ళపల్లి రమేష్‌గౌడ్, మామిడి పుల్లారావు, గాడి విజయ్, పుల్లగిరి నాగేంద్ర, గాడి రాజేష్, ఉపాధ్యాయులు రామకృష్ణ, విద్యార్థులు, విద్యార్థి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం

చర్ల, (ప్రభాతవార్త) :

ఒడిస్సా ప్రాంతం భద్రాచలం మీదుగా అక్రమంగా తరలిస్తున్న గంజాయి వాహనాన్ని చర్ల మండలంలోని కొత్తపల్లిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారులో అక్రమంగా ముగ్గురు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా గంజాయి రవాణా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేపట్టగా వారి రాకను గమనించిన స్మగ్లర్లు తప్పించుకునే ప్రయత్నం చేశారు. వారిని వెంబడించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి కొత్తపల్లి గ్రామంలో అదుపులోకి తీసుకుని వాహనాన్ని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### -జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కే.చంద్రశేఖర్

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :



విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కే.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో ఎంపీయూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన యూనిఫాం, పుస్తకాలను స్థానిక ప్రధానోపాధ్యాయుడు తేజావత్ మోహన్ అధ్యక్షతన ఆయన ముఖ్య అతిథిగా హాజరై అందించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌళిక వసతులు ఉన్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు, విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి విజ్ఞానులైన, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, మధ్యాహ్న భోజనం సైతం పాఠశాలలోనే విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. మొత్తం 44 మంది విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందించారు. అదేవిధంగా మోరంపల్లిబంజర, బూర్గంపహాడ్ గ్రామపంచాయతీలో గల పాఠశాలల నందు విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, సోంపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, మండల వ్యవసాయ శాఖాధికారి ఆర్.శంకర్, ఎంపీవో సునీల్‌శర్మ, పంచాయతీ కార్యదర్శులు భూక్య వెంకటేశ్వర్లు, భవాని, సమ్మయ్య, గ్రామపెద్దలు గాదె నర్సిరెడ్డి, పండుగ రాములు, బాగి వెంకట్రావు, నస్కూరి లక్ష్మీనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ తోకల అనిత, ఉపాధ్యాయులు సైదులు, రవి, తిరుపతమ్మ, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు బర్ల అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చర్ల, (ప్రభాతవార్త) :



చర్ల మండలం చిన్నమిడిసిలేరు గ్రామంలోని శ్యామల సమ్మక్క కుమారుడు శ్యామల రవి(25)ను కష్టపడి చదివించింది. టెట్‌లో మంచి మార్కులు సాధించి విద్యావంతుడు అవుతున్నాడన్న తరుణంలో డెంగ్యూ జ్వరంతో రవి ఇటీవల హఠాన్మరణం చెందాడు. దీంతో ఆ కుటుంబం నిరాశ్రయులై అప్పుల ఊబిలో మునిగి ఇబ్బందులు పడుతున్న సమాచారం మీ కోసం మేమున్నాం టీం అనే స్వచ్ఛంద సేవా సంస్థలకు తెలిసింది. దీంతో సంస్థ సభ్యులు రూ.23వేలు సేకరించి చర్లలోని మేమున్నాం కార్యాలయంలో సమ్మక్క కుటుంబసభ్యులకు బత్తుల శ్రీనివాసరావు, గుమ్మడి ప్రభాకర్‌రావు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. పేద వారి కష్టాల్లో భాగమవ్వాలనే తలంపుతో దాతల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాది మురళీకృష్ణ, దొడ్డ ప్రభుదాస్, ఆకుల నాగేశ్వరరావు, ముమ్మనేని అరవింద్, దొడ్డి సూరిబాబు, బీ.వీ.ప్రతాప్, ఎం.వీ.ఎస్.ఎన్.చారి, రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో వృద్ధులకు, దివ్యాంగులకు అన్నదానం

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :

భద్రాచలంలోని సరోజిని దివ్యాంగ,వృద్ధాశ్రమంలో బుధవారం జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బెజ్జంకి కనకాచారి కుటుంబసభ్యులతో కలిసి తన తల్లి బెజ్జంకి ధనలక్ష్మి పదవ వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. నిరుపేద, అనాథ, వృద్ధులకు తన వంతు సహాయం చేయాలనే దృక్పథంతో తన తల్లి 10వ వర్ధంతిని అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేసినట్లు కనకాచారి తెలిపారు. అంతేకాకుండా తన తల్లి వర్ధంతిని వృద్ధులకు, అనాథలకు ఆకలి తీర్చేందుకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందు వెంకటేశ్వర్లు, ఆకుల రఘు, హరింద్రాచారి, మచ్చా సురేష్, కిరణ్, వృద్ధాశ్రమ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

చర్ల, (ప్రభాతవార్త) :



చర్ల పీహెచ్‌సీ డా.శ్రీధర్ ఆధ్వర్యంలో తరుణ వ్యాధుల గురించి తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తల గురించి గ్రామస్థాయిలో కమిటీ వేసి కమిటీ నిర్వహించాల్సిన విధివిధానాల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో జిల్లా కేంద్రంలో సమాచారం అందించుటకు టోల్ ఫ్రీ నెంబర్‌లు ఉపయోగించుకోవాలని, వర్షాభావ పరిస్థితులు పెరిగి వరదలు వచ్చి ఉంటే ఆ సమయంలో కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భవతులను తరలించుట గురించి, మలేరియా, డెంగ్యూ వ్యాధులు అరికట్టుట గురించి తెలియజేశారు. సమావేశంలో సీహెచ్‌వో రామలక్ష్మి, హెచ్ఈవో వేణుగోపాలకృష్ణ, హెచ్ఎస్ ఎంవీఆర్ ప్రసాద్, వివిధ ఉప కేంద్రాల ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, హెచ్ఏ (ఎం) పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త):

కార్పొరేట్ పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాబోధన మెరుగ్గా ఉందని, ఇటీవల విడుదల అయిన పది ఫలితాల్లో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలలో 35 మంది విద్యార్థినిలు 8 నుంచి 10 గ్రేడ్‌ల మధ్య ఉత్తీర్ణత సాధించడం హర్షణీయమని ప్రముఖ స్వచ్ఛంద సంఘ సేవకుడు లయన్ గాదె మాధవరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల హెచ్.ఎం టీ.రమ అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంకు మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ పాఠశాలకు అనేక సంస్థల సహాయ సహకారాలను తీసుకుని పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయురాలు కృషి అభినంద నీయమని అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా గతంలో పాఠశాలకు అనేక కార్యక్రమంలో తన వంతు సహాయాన్ని అందించిన మాధవరెడ్డి పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు శాలువాతో సన్మానించారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# లక్ష్మీపురం, రావినూతలలో హెల్త్ క్యాంపు

**బోనకల్, జూన్ 12, (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని ఆళ్లపాడు, రావినూతల గ్రామాల్లో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. డయేరియా కేసులు నమోదు అవుతున్న కారణంగా హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేసి లక్షణాలు ఉన్న వారికి వైద్యం, అవసరమైన వారికి మందులు ఇచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వర్షాకాలంలో నీరు, మరియు ఆహారం కలుషితం అయ్యే ప్రమాదం ఉంటుందని, కాబట్టి నీటిని కాచి చల్లార్చి తాగాలని, ఆహారానినన ఎప్పటికపుడు తయారు చేసుకుని తినాలని సూచించారు. ఈ సీజన్‌లో మాంసాహారానికి దూరంగా ఉండాలని, బయటి తినుబండారాలకు దూరంగా ఉండాలన్నారు. ఇంటి వద్ద తయారు చేసిన ఆహారం,



కూరగాయాలు శుభ్రమైన ఉప్పునీటితో కడిగిన తర్వాత ఉపయోగించాలని సూచించారు. రావినూతల క్యాంపులో 61 మంది ఓపిలో డయేరియా కేసులు నమోదు కాలేదు. ఆళ్లపాడు క్యాంపులో 42 మంది ఓపిలో ముగ్గురికి స్వల్ప లక్షణాలు నమోదు అయ్యాయని వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సూచనలు పాటించి



అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆధ్వర్యంలో ఆళ్లపాడు, రావినూతల, బోనకల్, గోవిందాపురం (ఎల్)లో 18 వాటర్ శాంపిళ్లు సేకరించి పరీక్ష నిమిత్తం పంపినట్టు తెలిపారు. ఈ క్యాంపులో డాక్టర్ స్రవంతి, పి.శ్రీనివాసరావు, డా.సాయి ప్రియాంక, ఎం.దానయ్య, పి.రాజ్యలక్ష్మి, సింధు, ఎఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

**బోనకల్, జూన్ 12, (ప్రభాతవార్త)**

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మండల వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ల తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన వారిలో మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, టిడిపి నాయకులు తూము పురుషోత్తం, మామిళ్ల నర్సింహారావు, గొల్లపల్లి నాగేశ్వరరావు, ఇసంపల్లి వెంకన్న, మల్లాది



లింగయ్య, బంధం రంగయ్య, బంధం హుస్సేన్, బొద్దువల్లి రామారావు, చావా శేషగిరిరావు, షేక్ ఖాసీం సాహెబ్, మంద



నరేందర్, మంద సురేందర్, వట్టికుంట నవీన్, వట్టికొండ జగదీష్, కన్నెపోగు రవీంద్ర, జనసేన గ్రామశాఖ అధ్యక్షుడు సజ్జనపు శ్రీనివాసరావు ఉన్నారు

# బాలకార్మిక వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**బోనకల్, జూన్ 12, (ప్రభాతవార్త)**

జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో మూడు రోజులుగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఎఫర్ట్ సంస్థ మండలంలోని అన్ని గ్రామాల్లో గంలో ఏర్పాటు చేసిన చైల్డ్ కలెక్టివ్‌లలో , సిబిఓల సభ్యులతో కార్యక్రమాలు నిర్వహించారు. దీని కోసం సంస్థ సభ్యులు చైల్డ్ కలెక్టివ్‌లలో ఉన్నటువంటి యుక్త వయస్సు బాల బాలికలకు, బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం గురించి తెలియజేశారు. పలక, బలపం పట్టాల్సిన చేతులు బండెడు చాకిరి చేస్తున్నాయని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి భావి భారత పౌరులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిల్లలక బాల కార్మిక వ్యవస్థలపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో ఉన్న కమ్యూనిటీ సభ్యులతో ఈ బాలకార్మిక వ్యవస్థ వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రస్తుతం పాఠశాల స్థాయిలో విద్యాశాఖ ద్వారా జరుగుతున్నటువంటి బడిబాల కార్యక్రమంలో



ఎఫర్ట్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. బడిబయట ఉన్న పిల్లలను, బాల కార్మికులుగా ఉన్న పిల్లలను గుర్తించి స్థానిక పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, ఎఎన్ఎంలు, గ్రామస్తులు, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య



**బోనకల్, జూన్ 12, (ప్రభాతవార్త)**

బోనకల్ మండలంలోని సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మండలంలోని బోనకల్ గ్రామంలో బుధవారం పాఠశాలలు పున: ప్రారంభం కావడంతో హైస్కూల్‌లోని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న పాఠ్యపుస్తకాలను, యూనిఫాంలను వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి, ప్రధానోపాధ్యాయులు గోపిచంద్‌లు మాట్లాడుతూ ఇటువంటి సదుపాలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువుల్లో రాణించాలన్నారు. అలాగే మంచి అర్హత గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారని, వీరు అంకిత భావంతో పని చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 12, (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో మంగళవారం రాత్రి అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు సిఐ ఇంద్రసేనారెడ్డి తెలియజేశారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలుపుతూ సాధారణ తనిఖీలలో భాగంగా తమ సిబ్బంది ఎర్రగుంటలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో అనుమానాస్పదంగా ఉన్న 6 గురు వ్యక్తులనుఅదుపులోకి తీసుకుని విచారించగా అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ పరిధిలలో దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారని, గతంలో వారిపై గుడివాడ పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసులు న్నాయని, జైలుకు కూడా వెళ్ళి వచ్చారని, మరళా దొంగతనం చేయటానికే ఇటువైపు వచ్చారన్నారు. వారి వద్ద నుండి స్విఫ్ట్ కారుతో పాటు బజాజ్ పల్సర్‌బండి, సుమారు లక్షా నలుబది నాలుగువేల రూపాయల చోరీ చేసిన సొత్తును స్వాధీన పరుచుకుని నిందితులనుకోర్టులో హాజరు పరిచినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

# విద్యా ప్రణాళిక తప్పక అమలు చేస్తాం : హెచ్‌ఎం నాగమణి

**బోనకల్, జూన్ 12, (ప్రభాతవార్త)**

వేసవి సెలవుల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పున: ప్రారంభం అయ్యాయి. మండలంలోని చిన్నబీరవల్లి గ్రామ పంచాయతీలోల మండల ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. రాష్ట్ర చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పున: ప్రారంభం రోజునే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు అందజేయడం శుభపరిణామమని హెచ్ఎం నాగమణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మీద ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పాఠశాలలకు అవసరమైన అన్ని సౌకర్యాలు మెరుగు పరచడానికి అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి పాఠశాలలకు అవసరమైన నిధులను ఇవ్వడం జరిగిందన్నారు. తమ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా రూ.2 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. ఆ డబ్బు ద్వారా పిల్లలకు తాగునీటి సౌకర్యం, స్కూల్ మైనర్ రిపేర్లు, అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్కూల్ ఎన్‌రోల్‌మెంట్ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, 60 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇంకొక టీచర్ పోస్టు మంజూరు అవుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఆట పాటల్లో మానసిక వికాసం పెరుగుతుందని, ప్రయివేటు పాఠశాలల్లో బట్టి విధానం వల్ల పిల్లల మానసిక స్థితి దెబ్బ తింటుందన్నారు. ఈ సంవత్సరం నుంచి కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ఇంగ్లీసు మీడియం, సెమీ రెసిడెన్షియల్ సౌకర్యం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయురాలు సునీత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అనూష, ఎఫర్ట్ సంస్థ నిర్వాకురాలు నర్సమ్మ, మాజీ ఉప సర్పంచ్ సంద్ర వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు చంద్ర వెంకటరావు, బుద్ద బుపాల్, జర్నలిస్టు మర్సకుంట్ల సంజీవరావు, అంగన్‌వాడీ టీచర్లు ఎం.నాగమణి, మరియమ్మ, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, పాఠశాల పిల్లలు,



తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయకపోతే పోరాటాలకు సిద్ధం కావాలి: నున్నా



వైరా, జూన్12,(ప్రభాతవార్త): ప్రజా సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో ప్రతి సభ్యుడు ఒక సైనికుడిలా పనిచేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సిపిఎం పార్టీ వైరా పట్టణ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక మధు విద్యాలయంలో రెండో రోజు జరిగాయి. ఈ రాజకీయ తరగతులకు పార్టీ వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. బుధవారం పార్టీ నిర్మాణం క్లాసును నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలను కూడగట్టి ప్రజా ఉద్యమాలు బలోపేతం చేయాలని అన్నారు. నపతి సభ్యుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉండి పనిచేయాలని కోరారు. నూతన ఆర్థిక విధానాలు క్లాస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమల విఠల్ బోధించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, రూరల్ కార్యదర్శి తోట నాగేశ్వరరావు, పట్టణ నాయకులు బోడపట్ల రవీందర్, మల్లెంపాటి రామారావు, బొంతు సమత, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల రజిత, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, గుడిమెట్ల మోహన్‌రావు, గుమ్మా నర్సింహారావు, సంక్రాంతి నరసయ్య, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, తోట కృష్ణవేణి, మాడపాటి రామారావు, పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, షేక్ జమాల్‌సాహెబ్, కురుగుంట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో యూనిఫాం పంపిణీ

కామేపల్లి, జూన్ 12 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం.రత్నకిరణ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ జర్పుల శేషమ్మ, గ్రామ దీపిక గడ్డం పద్మ, ఉపాధ్యాయురాలు సుశీల పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను, మెరుగైన సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బడి ఈడు కలిగిన, బడి మానివేసిన పిల్లలను అందరికి అందుబాటులో ఉన్న ఆర్కేపురం పాఠశాలలో చేర్పించాలని కోరారు.

## రాధక్క సేవలు మరువలేనివి



ఇల్లందు,అర్బన్,జూన్, (ప్రభాతవార్త12): చంద్రపుల్లారెడ్డి సతీమణి రాధ ఆనారోగ్యంతో మృతిచెందటం పార్టీకి తీరనిలోటు అని ఎన్డీ రాష్ట్ర నాయకుడు మధు అన్నారు. ఆమె మృతి సందర్భంగఎన్డీ కార్యాలయంలో నిర్వహించిన సంతాప సదస్సులో పాల్గొని ఆమె నివాళిలర్పించారు. పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. పోలీసుల బెదిరింపులకు తల్లొకుండా వీరోచిత పోరాటం చేసిందన్నారు. ఇలాంటి నాయకురాలను కోల్పోవటం పార్టీకి నష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సంగయ్య, సుభద్ర, కోటమ్మ, నరసింహారావు, సుధాకర్, లింగం, వెంకన్న, సత్యనారాయణ, దేవ్లా, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఇల్లందు టీడీపీ నాయకులు



ఇల్లందు,అర్బన్,జూన్, (ప్రభాతవార్త12): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసే సభకు ఇల్లందు టీడీపీ నాయకులు ముద్రగడ వంశీ, రామచంద్రయ్యల నేతృత్వంలో ఇల్లందు నుంచి అంధ్రకు బయలుదేరారు. ఈ సందర్భంగ అక్కడ టీడీపీకి వచ్చిన అధరణ, ప్రభుత్వ ఏర్పాటు చూసి భవిష్యత్తులో టీడీపీకి తిరుగులేని పార్టీగా ఎదగటంతోపాటు, దేశరాజకీయల్లో కీలక పాత్ర పోషించనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## యునియన్ బ్యాంక్ అధికారుల తీరుపై రైతుల ధర్నా



ఇల్లందు,అర్బన్,జూన్, (ప్రభాతవార్త12): రైతులపట్ల యునియన్ బ్యాంక్ అధికారుల తీరు నిరసిస్తు ఎన్డీ అధ్వర్యంలో బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు. రైతు బ్యాంక్ రుణాలు ఇతర పనులనిమిత్తం బ్యాంక్ వచ్చిన తమ పట్ల బ్యాంకు మేనేజర్, అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు మండిపడ్డారు. రైతుల రుణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటంతోపాటు, దురుసుగా ప్రవర్తిస్తున్న ఫీల్డు అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా, రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులఅక్కడికి చేరుకోని రైతులు, బ్యాంక్ సిబ్బందితోచర్చించి బ్యాంక్ అదికారుల చేతం రైతులకు క్షమాపణ చెప్పించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సారంగపాణి, ప్రసాద్, కృష్ణ, సంతు, శ్యామ్ పాల్గొన్నారు.

## సింగరేణి అధికారికి ఫిర్యాదు




ఇల్లందు,అర్బన్,జూన్, (ప్రభాతవార్త12): సింగరేణిలో అంబులెన్సు కు కాంట్రాక్టు డ్రైవర్‌గా పనిచేస్తున్న బిక్షంపై పోలీసు కానిస్టేబుల్స్ విచక్షన రహితంగ దాడి చేయటాన్ని నిరసిస్తు ఇఫ్టూఅధ్వర్యంలో సింగరేణి అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు మాట్లాడుతూ, అధికారి సుచన మేరకు అంబులెన్సును హైటెక్ కాలనీలోకి తీసుకోని వెళ్ళగ అక్కడ జరిగిన చిన్న సంఘటన విషయంలో పోలీసు దాడి చేశారన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో మరోసారిజరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా కార్యదర్శి యాకుబ్‌షావలి, మల్లె వెంకటేశ్వర్లు, రాజేష్, సోహేల్, రవీందర్, శ్రీధర్, నరేస్, హుస్సేన్ పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు నాణ్యమైన విద్య దోహదం

కామేపల్లి, జూన్ 12 (ప్రభాతవార్త): పొన్నెకల్లు గ్రామ స్టేజ సమీపంలోని నిర్మలయ స్కూల్‌లో నూతన విద్యార్థుల ప్రవేశ కార్యక్రమంను బుధవారం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ మంచాల నాగరాజు, హెచ్ఎం నిర్మల రాజన్ ఆధ్వర్యంలో ఎంఆర్ స్వామి ఎడ్యుకేషన్ సొసైటీ నిర్మాలయ స్కూల్‌లో నూతన విద్యార్థుల ప్రవేశం కోలాహలంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలను, నోటు పుస్తకాలు కూడా పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుండే విద్యారంగంలో రాణించి ముందుకు సాగాలని కోరారు. నాణ్యమైన విద్య విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. .నేటి బాలలే రేపటి పౌరులన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. బ .తొలుత నూతనంగా పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు స్వాగతం పలికారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మా దాహం తీర్చండి...!- ముచ్చవరం గ్రామ ప్రజలు..

కల్లూరు, జూన్ 12, (ప్రభాతవార్త): కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం గ్రామ పంచాయితీలో సుమారు రెండు నెలల నుండి మా చాకలి బజార్‌కు మిషన్ భగీరథ నీళ్ళు రాక చేతిపంపులో నీళ్లు రాక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని, పక్క పంచాయితీ అయిన యజ్ఞనారాయణపురం గ్రామ పంచాయితీ నుండి మంచి నీళ్ళు ద్విచక్ర వాహనంపై తెచ్చుకుంటున్నామని, ద్విచక్ర వాహనం లేని వారు సైకిళ్ళపై తెచ్చుకుంటున్నామని, ఇట్టి విషయాన్ని గ్రామ సెక్రటరీకు చరవాణి ద్వారా తెలియజేయగా, నేను చేసేదేమి లేదు..? మీరు ఏమైనానా చేసుకోండి.. అని గుర్తుగా సమాధానం చెప్పటం, ఎప్పుడు నీరు వస్తే అప్పుడు పట్టుకోండి.. లేకుంటే మానేయండి.. మేము చేసేదేమీ లేదని సమాధానం ఇస్తున్నారని స్థానికులు తెలిపారు. సెక్రటరీ మా వీధికా రాక సుమారు మూడు నెలలవుతుందని తెలిపారు. ఈ విషయంపై సంబంధం ఎంపిడిఓ పి. చంద్రశేఖర్‌కు వివరణ కోరగా.. ఈ విషయం నాకు తెలియదని, ఈ



విషయంపై విచారణ జరిపి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గత సంవత్సరంలో ఇటు మంచిగా తాగు నీరు వచ్చేది. గత ఆరు నెలల నుండి ఈ బజారుకు నీళ్ళు రావడం లేదు. బోర్డు చెడిపోయినవి. మేము పంచాయితీ పరిధి యజ్ఞనారాయణపురం నుండి మంచినీరు తెచ్చుకుంటున్నాం. కనీసం పంచాయితీ సెక్రటరీ కూడా ఇటు తిరిగి చూడటం లేదు.

– శీలం సత్యవతి, గ్రామస్థురాలు

ముచ్చవరం గ్రామ పంచాయితీలో సుమారు మంచినీరు లేక నెల రోజులు కావస్తుందని, ఈ





నెల రోజుల నుండి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని సమస్యను అధికారులకు, గ్రామ సెక్రటరీకు తెలియజేసినా పట్టించుకోవడం లేదు. దీనిపై మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలి..

– పొదిలి విజయలక్ష్మి, గ్రామస్థురాలు

మంచి నీళ్ళు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్యను అధికారులు పట్టించుకుని త్వరగా ప రిష్కరించి మంచినీటిని సరఫరా చేయాలి



– పుల్లమ్మ, గ్రామస్థురాలు

## ప్రభుత్వ పాఠశాలలో బడిబాట

కొత్తగూడెం టౌన్, జూన్ 12 – (ప్రభాతవార్త): మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తీ 19వ వార్డులో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు, హై స్కూల్ హెచ్ఎం కుమార్, ప్రైమరీ స్కూల్ హెడ్ మిసెస్ శ్రీవలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిలిచి ప్రాణం తీసిన ప్రభుత్వ వైద్యులు...?





*కొణిజర్ల, జూన్12,ప్రభాతవార్త:*
ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో బుధవారం విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కి గురై ప్రైవేటు ఎలక్ట్రిషన్ ప్రాణాలు





కోల్పోయిన ఘటన కొణిజర్ల మండలం కేంద్రంలో చోటు చేసుకఉంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన కొణిజర్ల ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలలో గల ఆయుష్ వైద్యశాల ప్రాంగణంలో విద్యుత్ మరమ్మత్తుల కొరకు ఆయుష్ వైద్యురాలు ఆదేశాలతో బుధవారం వైరా మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన నారగాని సతీష్(27) అనే యువ ప్రైవేటు ఎలక్ట్రిషన్ అనే అతనిని పిలిచి మరమ్మత్తులు చేయమని చెప్పగా అతను సదరు వైద్యురాలని కరెంటు ఆఫీస్‌కి ఫోన్ చేసి విద్యుత్ ఆపమని కోరగా వైద్యురాలు విద్యుత్ ఆపామని చెప్పగా సదరు ఎలక్ట్రిషన్ కరెంటు మరమ్మత్తులు చేద్దామని ప్రక్కనే ఉన్న రేకుల షెడ్డుకి అమర్చిన దానిని పట్టుకోగా ఒక్కసారిగా విద్యుత్‌షాక్‌కు గురై ఫైర్‌కి వ్రేలాడాడు. విషయం గమనించిన సిబ్బంది ఒక్కసారిగా భయానికి లోనై హాస్పిటల్‌లో తలుపులు వేసుకొని ఉండిపోయారు. చుట్టుప్రక్కల వాళ్ళు గమనించి పరుగున వచ్చి కర్రలతో కొట్టి బాధితుడిని క్రిందకు లాగారు. అప్పటికే కరెంటు షాక్‌కు గురైన బాధితుడు అపస్మారక స్థితిలోకి వెళ్లగా మహిళలు, యువకులు బాధితుడిని చూసి సిపిఆర్ చేస్తూ ప్రాణం ఉందని, వైద్యం చేసి కాపాడండని వైద్యులను ప్రాధేయబడి బ్రతిమిలాడిన వారు ఎంతసేపటికి రాకపోగా ఓ విగతజీవుడిగా ప్రాణాలు కోల్పోయాడు. వైద్యుల నిర్లక్ష్యంతోనే విద్యుత్‌షాక్‌కు గురైన బాధితుడు ప్రాణం కోల్పోయాడని అక్కడ ఉన్నవారు వైద్యులను నిలదీయడంతో హాస్పిటల్ సిబ్బంది ఓ ప్రైవేటు కారులో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు అప్పటికే చనిపోయాడని చెప్పడంతో మృతుని బంధువులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున చేరుకొని శవాన్ని కొణిజర్ల ప్రాథమిక వైద్యశాలకు తీసుకొచ్చి న్యాయం చేయాలని ధర్నా నిర్వహించగా, పట్టించుకునే వారే లేకపోవడంతో మరల శవాన్ని తీసుకొని ఖమ్మం వైరా హైవే రోడ్డుపై ఉంచి గంట పైచిలుకు ఆందోళన చేపట్టారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జామ్ కావడంతో స్థానిక ఎస్సై శంకర్‌రావు, సిఐ సాగర్, పోలీస్ సిబ్బందితో, ఇతని బంధువులతో మాట్లాడి న్యాయం చేస్తామని ఆందోళన నిర్మించండి అని కోరడంతో వారు తిరిగి కొణిజర్ల ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు మృతుని తరలించి ఆందోళన చేపడుతున్నారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో ఇంత అన్యాయమా అని వినిపిసూనత కన్నీరుమున్నీరుతో ఆవేదన వ్యక్తం చేస్తూ రోధిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఇంత విషాద ఘటన జరిగినా కూడా అటు ప్రభుత్వ అధికారులు కాని, ఇటు నాయకులు కాని స్పందించకపోవడం విచారకరం. నేడు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న భట్టీవిక్రమ్కా ఇదే ఖమ్మం జిల్లాలో ఓ పోలీస్ లాకప్‌డెత్ సంఘటనలో బాధితురాలి పక్షాన పోరాడి ఆమె కుటుంబానికి న్యాయం చేసిన ఘన చరిత్ర ఉంది. కాని బుధవారం జరిగిన విద్యుత్‌షాక్ ఘటనకు గురైన నారగాని సతీష్‌కు భార్య, ఒక సంవత్సరం ఉన్న చిన్నారి కూతురు ఉండగా, మృతుని తండ్రి వికలాంగుడు కాగా, తల్లి పక్షవాతంతో మంచంలోనే ఉండి కటిక పేదరికంలో ఉన్న కుటుంబం ఆధారాన్ని కోల్పోయి దిక్కుతోచని స్థితిలోకి నెట్టబడింది. ఇంతటి అమానవీయ ఘటనపై స్పందించి వైద్యం అందించే విషయంలో నిర్లక్ష్యం వహించిన వైద్యులు సదరు సిబ్బందిపై తగు చర్యలు తీసుకొని బాధితుడికి న్యాయం చేయాలని పలువురు ప్రజలు, నాయకులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## వైరాలో చోరీ

*వైరా, జూన్12,ప్రభాతవార్త:*
వైరా మున్సిపాలిటీ 5వ వార్డులో ఇంటి తాళాలు పగులగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. షేక్ గౌస్‌పాషా కుటుంబ సభ్యులతో హైదరాబాద్ వెళ్లడంతో ఇంటి తాళాలు పగులగొట్టి దొంగలు చోరీ చేశారు. వైరా పోలీస్‌స్టేషన్‌లో బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.

....

## చికెన్ దుకాణ దారుడిపై దాడి

*అశ్వారావుపేట రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:*



అశ్వారావుపేటలో చికెన్ దుకాణ దారుడిపై చికెన్ యూనియన్ సభ్యులు దాడులు చేశారు. చికెన్ కేజీ ధర ప్రభుత్వ మార్కెట్ ధర ప్రకారం రూ.220 అమ్మాల్సి ఉండగా అశ్వారావుపేటలో యూనియన్‌గా ఏర్పడి రూ.290కి అమ్ముతున్నారు. ఇదిలా ఉండగా యూనియన్‌లో లేని దుకాణ దారుడు ప్రభుత్వ మార్కెట్ ధర రూ.200లకే అమ్ముతుండటంతో బుధవారం అతనిపై యూనియన్ సభ్యులు తీవ్రంగా దాడి చేశారు. గమనించిన స్థానికులు గాయాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా చిన్న కొర్రాజుల జాతర వేడుకలు

*అశ్వారావుపేట రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామంలో చిన్న కొర్రాజుల స్వామివారి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. బుధవారం నాటికి మూడవ రోజు కాగా కొర్రాజుల స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. 5వ రోజు అయిన శుక్రవారం నిప్పుల గుండంలో దేమునితో పాటు గ్రామస్థులు నడిచి స్వామివారికి ఉద్వాన పలకనున్నట్లు జాతర నిర్వాహకులు తెలిపారు.

## బడిబాటలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



*అశ్వారావుపేట రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన బడిబాట కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో ఆయన ఆప్యాయంగా మాట్లాడారు. ప్రభుత్వం నుండి ఏర్పాటు చేసిన పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్‌లను విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో నేడు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యతా ప్రమాణాలతో విద్య, ఇతర సౌకర్యాలు అందజేస్తున్నట్లు తెలిపారు. బడిఈడు పిల్లలందరూ బడిలో చేరాలని, ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, హెచ్‌ఎం హరిత, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో టిడిపి శ్రేణుల సంబరాలు



*దమ్మపేట, జూన్ 12 ప్రభాతవార్త:*
ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా దమ్మపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంబురాలు చేశారు. ఈ క్రమంలో స్థానిక ఆంజనేయ స్వామి గుడి వద్ద టిడిపి నాయకులు 116 కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఎపి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించి తమ సంతోషాన్ని వెలిబుచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట టిడిపి అధ్యక్షులు ఎండి వలీపాషా, సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు భోగి సత్యం, చెర్ర ధర్మారావు, నాయుడు సుబ్బారావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ప్రభుత్వ బడుల్లో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య

*దమ్మపేట, జూన్ 12 ప్రభాతవార్త:*
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందజేస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం





మండలంలోని దమ్మపేట ట్రైబెల్ వెల్ఫేర్ బాలుర పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పార్కెలగండి పాఠశాలల్లో జరిగిన బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం నుండి ఉచితంగా ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య కోసం తాను అధిక ప్రాధాన్యత ఇస్తానని, పాఠశాలల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తానని అన్నారు. ప్రతీ ఒక్కరూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఐటిడిఎ ఎటిడిఓ పార్కెలగండి పాఠశాలను సందర్శించి మరమ్మత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



*దమ్మపేట, జూన్ 12 ప్రభాతవార్త:*
ఆదివాసి యువ నాయకులు, సామాజిక సేవ కార్యకర్తలు ఆరెం ప్రశాంత్, వాడె వీరాస్వామిలు బుధవారం పేద విద్యార్థులకు స్డడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. గండుగులపల్లి గ్రామానికి చెందిన తాళ్ళూరి నమిత, భానుప్రకాష్‌లకు స్టడీ మెటీరియల్స్, నోట్ బుక్స్, గైడ్స్, ప్యాడ్ తదితర సామగ్రిని విద్యార్థుల ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోయం సత్యనారాయణ, వెంకయ్య, కనకమ్మపాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపిన తుమ్మల

*దమ్మపేట, జూన్ 12 ప్రభాతవార్త:*
ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పడిన నారా చంద్రబాబు నాయుడు



ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఇతర మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన క్రమంలో అందరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా రెండు తెలుగు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకొని అభివృద్ధి పథంలో పననించాలని తుమ్మల ఆకాంక్షించారు.

# తెరుచుకున్న సర్కార్ బడులు

**- తొలిరోజు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేత**

**- బడిబాటలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 12 – ప్రభాతవార్త:**

"వేసవి సెలవులు దాదాపు 50 రోజుల వరకు మూగబోయిన బడిగంట... బుధవారం టన్..టన్..టన్..టన్ అంటూ మోగింది... ఉదయం 9 గంటలకు పాఠశాల బడిగంట మోగడంతో ఇన్నిరోజులు పిల్లలు లేక వెలవెలబోయిన విద్యాలయాలు ఒక్కసారిగా కొత్త కళను సంతరించుకున్నాయి. విద్యార్థుల సందడి... అల్లర్లు, కేరింతలతో పాఠశాల తరగతి గదులు సందడిగా మారాయి. తొలిరోజు పాఠశాలలు ప్రారంభం కావడంతో మామిడి తోరణాలు కట్టి విద్యార్థులకు ఉపాధ్యాయులు సాదర స్వాగతం పలికారు.... మూగబోయిన బడిగంట మోగడంతో అందరూ తమ తరగతులకు పరుగులు తీశారు. తొలిరోజు కావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులంతా వేసవి సెలవులను ఎలావినియోగం చేసుకున్నారో చర్చించుకొని తొలిరోజు ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేయడంతో పాటు తొలిరోజు ఆయా సబ్జెక్టులు బోధించారు... విద్యార్థులు సైతం ఇన్ని రోజులు బడికి దూరంగా ఉండి ఒక్కసారిగా పాఠశాలకు రావడంతో తమ స్నేహితులతో ముచ్చట్లాడారు. అందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తొమ్మిదో తరగతి పూర్తి చేసుకొని పదో తరగతిలో అడుగు పెట్టిన విద్యార్థులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించి వారికి సూచనలు చేశారు. గత ఏడాది సాధించిన పర్సెంటేజ్, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల గురించి వివరించి ఈ విద్యాసంవత్సరంలో నూరుశాతం ఫలితాలు సాధించేలా ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకుందామని చెప్పుకున్నారు. అంతలోనే మధ్యాహ్నం బెల్ కావడంతో... అందరూ భోజన విరామం తీసుకున్నారు. పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని ఒకేచోట కూర్చొని తిన్నారు. కొద్దిసేపు విరామం తర్వాత మరలా తరగతులు ప్రారంభించారు. సాయంత్రం 4.30 గంటలవరకు క్లాస్‌లు విన్న విద్యార్థులు కొద్దిసేపు ఆట విడుపులో ఆడుకొని ఇంటిదారి పట్టారు... ఇలా తొలిరోజు పాఠశాల ముగించుకున్నారు...



**- తొలిరోజు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేత**

సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనీఫాం అందజేస్తున్నారు. అయితే విద్యాసంవత్సరం ప్రారంభమైన వారం పదిహేను రోజులు, లేదా నెల రోజుల్లోపు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేస్తుంటారు. కానీ ఈ ఏడాది మాత్రం బడులు తెరుచుకున్న తొలిరోజు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందరికీ పంపిణీ చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ ప్రత్యేక చొరవ తీసుకొని పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, హెచ్‌ఎంలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలను సమన్వయ పరుస్తూ ఎప్పటికప్పుడు పనుల పురోగతిని తెలుసుకుంటూ వేగవంతం చేశారు. ఎలాగైనా సరే పాఠశాలలు తెరిచే రోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడంతో ఆయన సఫలీకృతులయ్యారు. ఆయన చేసిన కృషి ఫలించింది.

**- బడిబాటలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తొలిరోజు పాఠశాలలు తెరుచుకోవడంతో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేసి వారిని అభినందించారు. తరగతి గదులను పరిశీలించి సౌకర్యాలు బాగున్నాయా లేదా అని పరిశీలించారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్లు తదితర వాటిని చూశారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభమైన తొలి రోజు విద్యార్థులు క్రమశిక్షణగా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు బుద్ధిగా విని శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. అడ్మిషన్ల సంఖ్య పెంచాలన్నారు. కొత్తగూడెం పట్టణం, మండలం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ పట్టణం, మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు.

# ప్రభుత్వ విద్యా ప్రాముఖ్యతను తెలియజేయాలి

**మండలానికి కోటి 57 లక్షల నిధులు మంజూరు**

**డ్రాప్ అవుట్ విద్యార్థులను తీసుకురాండి**

**కాంగ్రెస్ పాలనలో విద్యకు ప్రాధాన్యత**

**బడిబాట కార్యక్రమంలో అశ్వారావుపేట ఎంఎల్ఏ జారె**



**దమ్మపేట రూరల్ ,జూన్ 12 ప్రభాతవార్త**

విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని, డ్రాప్ అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఎంఎల్ఏ జారె కు పుష్పాలతో స్వాగతం పలికారు. ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన గురుకుల పాఠశాల, పార్కలగండి ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో ఆయన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. వసతి గృహాలలో మెరుగైన వసతి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఐటిడిఏ ద్వారా ఇచ్చిన సౌకర్యాలను ,వాటి అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో విద్యకు అత్యంత ప్రాముఖ్యతను ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన జిల్లా మంత్రుల సూచనల మేరకు మండలానికి ఒక కోటి 57 లక్షల అభివృద్ధి నిధులను పాఠశాలల పునరుద్ధరణ పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులను కోరారు. గొప్పగొప్ప మేధావులందరూ ఆనాడు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకొని ప్రపంచ మేధావులయ్యారని, చంద్రయాన్ వంటి అంతరిక్ష పరిశోధనల్లో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో పునాది వేసుకున్న శాస్త్రవేత్తలే ఉన్నారని గుర్తు చేశారు. అందుకే విద్యకోసం ఏదైనా ఆర్థిక వెసులుబాటు కల్పనలలో తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. తన నియోజకవర్గంలో ప్రత్యేకంగా తాను చేపించిన విద్యా సర్వేలో 13 మంది విద్యార్థులను డ్రాప్ అవుట్స్‌గా గుర్తించానని, వారిలో 8 మందిని తిరిగి ఉన్నత చదువులకోసం పంపడం జరిగిందన్నారు. వీరందరూ పదవతరగతిలో 10కి 10 జిపిఏ సాధించిన వారే కావడం గమనార్హం అన్నారు. కేవలం ఉన్నత చదువుల పట్ల అవగాహన కల్పించే వారు లేకపోవడం వల్లనే విద్యార్థులు డ్రాప్ అవుట్స్‌గా మిగిలిపోతున్నారని ఆవేదన చెందారు. పదవతరగతి పూర్తయిన విద్యార్థులు తమ విద్యను ఎక్కడ కొనసాగిస్తున్నారో...? ఎలా ఉన్నారో...? ఏ కోర్సుల వలన ఎటువంటి ప్రయోజనాలు సమకూరుతాయో వంటి అవగాహన కార్యక్రమాన్ని ప్రతి ఆరు నెలలకొకసారి ఉపాధ్యాయులు నిర్వహించాలని తెలిపారు.జిల్లాపరిషత్ పాఠశాలలో అవసరమైన మేరకు ఉపాధ్యాయ సిబ్బంధి లేరని హెచ్ ఎం తెలపగా, త్వరలోనే ఉపాధ్యాయుల బదిలీ కార్యక్రమం ఉంటుందని తద్వారా ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారులో విద్యావ్యవస్థలను పునరుద్ధరిస్తున్నామని వాటి ద్వారా కూడా ఉపాధ్యాయుల కొరతను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వం చేత అందించిన ఉచిత పాఠ్య పుస్తకాలను, దుస్తులను విద్యార్థులకు అందించారు. గత విద్యాసంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాతో సత్కరించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఎంఇవో కీసరి లక్ష్మి ,పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంధి, విద్యాకమిటీ ఛైర్మన్ లు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యను బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు

**-ఎమ్మెల్యే డా.తెల్లం, ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



గిరిజన బాలబాలికలకు పునాది నుంచే విద్యను బలోపేతం చేసి పైచదువులు చదవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని భద్రాచలం శాసన సభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలో పీఎంఆర్సీ భవనంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ పాఠశాలలకు డ్రా పద్ధతిలో బాల బాలికలను ఎంపిక చేసే ప్రక్రియలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. రాష్ట్రంలోని గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, అన్ని పాఠశాలల్లో పిల్లలకు యూనిఫాం నుంచి మొదలుకొని టెక్స్ట్ బుక్, నోట్ బుక్, క్రీడా వస్తువులు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థిని, విద్యార్థులకు విద్యపై ముక్కువ కలిగినే ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ .. గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలు కల్పించామని అన్నారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని గిరిజన బాలబాలికలు 699 మంది ధరఖాస్తులు చేసుకోగా వారిని పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో లాటరీ ద్వారా బాలబాలికలను ఎంపిక చేశామని అన్నారు. పిల్లల యొక్క తల్లిదండ్రులు బెస్ట్ అవైలబుల్ సీట్లు సంపాదించిన పిల్లలను తప్పనిసరిగా చేర్పించాలని తెలుపుతూ సీట్లు సంపాదించిన బాల బాలికలకు ఆయన అభినందిస్తూ, బాగా చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన అన్నారు. మూడవ తరగతిలో 61 మంది, 5వ తరగతిలో 30 మంది, 8వ తరగతిలో 30 మంది బాలబాలికలను ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎంపీవో సమ్మయ్య, ఏసీఎంవో రమణయ్య, ఏటిడివో నరసింహారావు, పర్యవేక్షకురాలు ప్రమీలబాయ్, సిబ్బంది రామకృష్ణారెడ్డి, ప్రసాద్, రంగయ్య, శ్రీధర్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి



### డిపూటీ సీఎం భట్టికి, మంత్రి తుమ్మలకు ఐఎఫ్టియు, సిఐటియు ఆధ్వర్యంలో వినతి

**కార్పొరేషన్, జూన్ 12, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా కేంద్రంలో గవర్నమంట్ హాస్పటల్‌లో 259 మంది శానిటేషన్ గార్డెన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి దాదాపు మూడు నెలల నుండి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు వై.విక్రమ్ పేర్కొన్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు చెప్పిన ఫలితం లేకపోవడంతో ఈ రోజు జిల్లాకు విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టికి, మంత్రి తుమ్మలకు కార్మికులకు జీతాలు ఇవ్వాలని మంగళవారం వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కార్మికులు మూడు నెలలు నుండి పస్తులతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుంటే అధికారులు మాత్రం నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరించటం దారుణమన్నారు. వందలాది మంది ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ హాస్పిటల్ శుభ్రంగా ఉంచుతూ నిత్యం పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు అందించడంలో అధికారుల అలసత్వానికి నిదర్శనమని వారన్నారు.

కావున డిప్యూటీ సీఎం మంత్రి తుమ్మల వెంటనే జోక్యం చేసుకొని ప్రతి నెల కార్మికులకు జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు వై.విక్రమ్, అంబేద్కర్, వెంకట రమణ, ఆశోక్ ప్రసాద్, వెంకన్న, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**కార్పొరేషన్, జూన్ 12, ప్రభాతవార్తం**

నగరంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ ప్రభాతటాకీస్ సెంటర్ నందు శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అభిషేక పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మంనగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. అభిషేక కార్యక్రమానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఖమ్మం నగర ప్రజలకు అమ్మవారి, కృప కాటాక్షలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాత టాకీస్ సెంటర్ భక్తబృందం పాల్గొన్నారు.

## మాది చేతల ప్రభుత్వం



### విద్యార్థుల ఆశయాలను నేరవేరుస్తాం

### గత ప్రభుత్వంలో విద్యను నిర్వీర్యం చేశారు

### మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, జూన్ 12, ప్రభాతవార్త:**

మాది చేతల ప్రభుత్వం మాటలు చెప్పి మాయచేసే ప్రభుత్వం మాది కాదు. విద్యార్థుల ఆశయాలు నేరవేర్చేందుకు వారి తల్లిదండ్రుల్లో సంతోషాన్ని చూసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం రామన్న పేటలో బుధవారం పాఠశాలల పున: ప్రారంభం మహోత్సవం సందర్భంగా ప్రభుత్వపాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు నూతన యూనిఫామ్, పుస్తకాలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విస్మరించిన ఫలితంగానే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల బాట పట్టారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆశయం తాపత్రయంగానే మిగిలిందన్నారు. పేదవారికి అండగా ఉండాలని కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతిని విద్యకోసం ప్రభుత్వం రూ.652 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షాలు నోరు జారే ముందు ఆత్మపరిశీలన చేసుకో వాలన్నారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లు ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు, స్కూల్ ప్రధానోపా ద్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## రమణీయంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం రమణీయంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## న్యాయసేవా సంస్థలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీ

**ఖమ్మం లీగల్, జూన్ 12, ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆఫీసులో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేయటానికి మూడు పోస్టులను భర్తీ చేసే నిమిత్తం పరీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ ఆధ్వర్యంలో నిన్నటి నుండి ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నిన్నటి రోజున ఆఫీస్ క్లర్క్ ఉద్యోగానికి గాను టైపింగ్ పరీక్షను నిర్వహించి తదుపరి ఇంటర్వ్యూలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని కమిటి నిర్వహించింది. ఇంటర్వ్యూల అనంతరం ఎంపికైన అభ్యర్థికి ఎప్పటికప్పుడే నియామక ఉత్తర్వులను జారీ చేశారు. బుధవారం డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు టైపింగ్ పోస్ట్, మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించారు. బుధవారం ఆపీసు సబార్డినేట్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.

## భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ.1,68,54,129లు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి హుండీ ఆదాయాన్ని బుధవారం చిత్రకూట మండపంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సమక్షంలో అధికారులు, సిబ్బంది లెక్కించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం రూ.1,68,54,129లు సమకూరిందని, వీటిలో బంగారం 117 గ్రాములు, వెండి 1.300 గ్రామాలు వచ్చిందని, అదేవిధంగా ఫారెన్ కరెన్సీలు అయిన యూఎస్ డాలర్స్ 557, కథర్ రియాల్స్ 5, ఇంగ్లాండ్ ఫౌండ్స్ 20, ఫిలిఫైన్స్ పిసో 20, నేపాల్ రుపీస్ 950, యూఏఈ ధిరాన్స్ 20, మలేషియా రింగిట్స్ 14, ఆస్ట్రేలియా డాలర్స్ 60, కెనడా డాలర్స్ 20లు వచ్చాయని వెల్లడించారు. హుండీను చివరి సారిగా మే 2వ తేదీన తెరిచి లెక్కించడం జరిగిందని, 41 రోజులు ఆదాయం రూ.1,68,54,129లు సమకూరిందని తెలియజేశారు.






# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- ప్రతిఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి
- మణుగూరు బడిబాటలో పినపాక ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 :*
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, గొప్పగొప్పవారంతా ప్రభుత్వ బడుల్లోనే చదువుకొని దేశపురోగతికి తోడ్పడ్డారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం కూనవరం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు. తొలుత పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, దుస్తులను పంపిణీ చేసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వీరాస్వామి, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, ఏపీఎం అహ్మదు ల్లా, ప్రధానోపాధ్యా యులు మీరాహుస్సేన్, నాగశ్రీ, సింగా రవి, ఎంపీటీసీ జి.కోటేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఈపీ ఆపరేటర్లకు పదోన్నతులు కల్పించాలి

- కొత్తగూడెం కార్పోరేట్ జీఎం(పర్సనల్)కు ఆపరేటర్ల వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 :*



ఈపీ ఆపరేటర్ల సూటబుల్‌జాబ్ సమస్యతో పాటు, పదోన్నతులు కల్పించాలని కోరుతూ ఈపీ ఆపరేటర్ల సంఘం నాయకులు ఎస్కే.నాసర్‌పాషా బుధవారం కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయంలో జీఎం(పర్సనల్) బీఆర్.దీక్షితులును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈపీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సంబరాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 :*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడంతో మణుగూరు మండల టీడీపీ నాయకులు నూతన ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. తొలుత టీడీపీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఆనందంతో నృత్యాలు చేసి అనాథాశ్రమంలో భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, బచ్చల భారతి, దొడ్డి కృష్ణ, యార్లగడ్డ రాజా, పూర్ణ, మనుకొండ ఉమాకర్, మానుకొండ రఘురాం, చిర్రా రవికుమార్, చావా రామారావు, నబీ, సుమేష్, భద్రయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, హరికృష్ణ, సైదులు, వెంకట్రావు, నర్సింహారావు, మల్లిఖార్జున్, కమరున్నీసాబేగం, శ్రీదేవి, రమ, విజయలక్ష్మి, మల్లయ్య, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో జనసేన సంబరాలు

- పట్టణంలో జనసేన శ్రేణుల బైక్‌ర్యాలీ
- పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 :*
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా జనసేన పార్టీ అధినేత కొనిదెల పవన్‌కళ్యాణ్ బుధవారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మణుగూరు పట్టణంలో జనసేన పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మణుగూరు మండలం పీవీకాలనీ క్రాస్‌రోడ్డు హనుమాన్ టెంపుల్ నుంచి సురక్షాబస్టాండ్ వరకు, అక్కడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించి జై పవన్‌కళ్యాణ్ అంటూ నినదించారు. ఆనందంతో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. తొలుత ఈ ర్యాలీని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ పసునూరి భాస్కర్ ప్రారంభించారు. అనంతరం పవన్‌కళ్యాణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేంద్రపటేల్, జట్టి యుగంధర్‌నాయుడు, ప్రదీప్‌నాయుడు, అమూల్ శ్రీనివాస్, తుమ్మల ముకుందరావు, జక్కం రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కంపెనీ క్వార్టర్లలో సింగరేణి కార్మికులే నివాసముండేలా చర్యలు తీసుకోవాలి

- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని కంపెనీ క్వార్టర్లలో సింగరేణి కార్మికులే నివాసం ఉండే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఏరియాలో కంపెనీ క్వార్టర్ల కౌన్సిలింగ్ కోసం ఎంతో మంది ఎదురుచూస్తున్నారని, వెంటనే క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. షెడ్యూల్ ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించకపోవడం వలన కార్మికులు అద్దె ఇండ్లలో ఉంటూ ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కంపెనీ క్వార్టర్లలో నివాసం ఉంటున్నారని అన్నారు. కౌన్సిలింగ్‌లో క్వార్టర్ పొందిన కార్మికులు తమ క్వార్టర్‌కు వెలితే అందులో ప్రైవేటు వ్యక్తులు నివాసం ఉంటున్నారని వారినీ ఖాళీ చేయించేందుకు గొడవలు పడవలసి వస్తుందని అన్నారు. ఏరియాలో ఉన్న కంపెనీ క్వార్టర్లలో ఎక్కువగా ప్రభుత్వ టీచర్లు, ఫారెస్ట్ సిబ్బంది, ప్రైవేటు కంపెనీల్లో పనిచేసేవారు, కాంట్రాక్టర్లు, రాజకీయపార్టీల నాయకులు, మణుగూరు పట్టణానికి చెందిన ప్రముఖుల బంధువులు అధికసంఖ్యలో నివాసం ఉంటున్నారని ఆయన ఆరోపించారు. దీనిని నివారించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, కంపెనీ అందించే ప్రయోజనాలను ప్రైవేటు వ్యక్తులు పొందుతున్నారని, దీంతో సంస్థకు తీవ్రనష్టం వస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కంపెనీ క్వార్టర్లలో కంపెనీ ఉద్యోగులు మాత్రమే నివాసం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## డిప్యూటీ సీఎం మంత్రుల పర్యటన జయప్రదంచేయండి

*అశ్వాపురం,జూన్12,ప్రభాతవార్త.*



నేడు మండలంలో పర్యటించనున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మంత్రుల పర్యటనను జయప్రదం చేయాలని కాంగ్రెస్‌పార్టీ శ్రేణులకు పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పిలుపునిచ్చారు. మండలపరిధిలోని బీజీకొత్తూరు సమీపంలోవున్న సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్ కాలువ నిర్మాణపనులు మరియు సీతమ్మసాగర్ బ్యారేజ్ పనులను గురువారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ గృహ నిర్మాణ పౌరసమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టుల పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో మంత్రుల సందర్శన ప్రాముఖ్యత సంతరించుకుంది.

## యూత్ కాంగ్రెస్‌లో రాజుకుంటున్న వర్గపోరు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*
కాంగ్రెస్ పార్టీ భద్రాచలం యూత్ కమిటీలో వర్గ పోరు రాజుకుంటుంది. కాంగ్రెస్ పార్టీలో అహర్నిశలు శ్రమించి, రేయింభగళ్ళు కష్టపడి పని చేసినా సముచిత స్థానం లభించడం కాదు కదా .. కనీసం గౌరవం కాపాడుకోలేకపోతున్నామని కొందరు యూత్ నాయకులు వాపోతున్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో అహర్నిశలు శ్రమించి కీలక భూమిక పోషించామని, పట్టణంలోని యువతకులందరిని ఉత్సాహ పరిచి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేసి యువకులందరిని కాంగ్రెస్ వైపు మలిపి పార్టీకు ప్రజలపై ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తే చివరకు మమ్మల్నే అగౌరవ పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం పాత మార్కెట్‌కు చెందిన యూత్ నాయకుడితో పార్టీకు సంబంధం లేని వ్యక్తి వివాదంకు పాల్పడితే న్యాయం కోసం పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించగా ఇదే పార్టీకు చెందిన మరికొందరు యూత్ కాంగ్రెస్ నాయకులు వివాదానికి పాల్పడిన వ్యక్తిని రక్షించారని, తప్పు వివాదానికి పాల్పడిన వ్యక్తిదే అయినా సరే ఆయనకే వత్తాసు పలికి అవమానానికి గురిచేశారని వాపోయినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీపై అభిమానం చంపుకోలేక, ఇటువంటి నేతల మధ్య పార్టీలో ఇమడపోతున్నానని కలత చెందుతున్నట్లు సమాచారం. ఇదే విధంగా మిగతా సభ్యులను కూడా ఇబ్బందులు పెడుతున్నట్లు వినికిడి. కొందరు యువకులు పార్టీ కోసం శ్రమించకుండా తండ్రుల పేర్లు,బంధువుల పేర్లు చెప్పుకుని పార్టీలో ప్రవేశించి పార్టీ ప్రతిష్టతకు భంగం వాటిల్లేలా ప్రవర్తిస్తున్నారని, ఇటువంటి వారి వలనే గడిచిన ఎన్నికల్లో మచ్చలేని మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అపజయం పాలు కావాల్సి వచ్చిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా గడిచిన ఎమ్మెల్యే ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున గెలిచిన డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఉన్న నాయకుల మధ్య సమన్వయం లేకుండా ఒకరిపై ఒకరు ఆరోపణలకు దిగడం, వాగ్వివాదాలకు పాల్పడడం వంటి కారణంగా చిలికి చిలికి గాలివానలా మారి పార్టీకు మాయని మచ్చలా పడే ప్రమాదం లేకపోలేదు. కావున కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య దృష్టి సారించి యూత్ కాంగ్రెస్ కమిటీలో ప్రక్షాళన చేసి కష్టపడే కార్యకర్తలకే హోదాలు కేటాయించి ఇటువంటి వివాదాలకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

*క్రైం ఖమ్మం, జూన్ 12, ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్ ఢీకొని బుధవారం ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పోలీసులు కథనం ప్రకారం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ద్వారకనగర్‌లో నివశిస్తున్న మేడ నాగార్జున (35) అక్కడిక్కడే మృతి చెందాడు. ఖమ్మం నగర పాలక సంస్థలో చెత్త కాంట్రాక్టర్ల పనులు నిర్వహిస్తున్న నాగార్జున శ్రీశ్రీసర్కిల్ వైపు వెళ్లుతుండగా వెనుక నుండి వస్తున్న టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మృతుడు తలపై టిప్పర్ దూసుకెళ్లడంతో మరణించాడు. మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్‌కు తరలించారు. అనంతరం తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవ పంచానామ నిర్వహించి పోస్టుమార్టం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన ఎంపీపీ



జూలూరుపాడు, జూన్ 12 - ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ లావుడ్యా సోనీ పాఠ్యపుసనతకాలు, యూనీఫాం పంపిణీ చేశారు. ఎంపీపీ సోనీ, జెడ్పీటీసీ కళాశతి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థులకు మరిన్ని మౌలిక సదుపాయాలు అందిస్తుందన్నారు. విద్యార్థుల్లో ఎటువంటి తారతమ్యాలు లేకుండా ఉండాలనే చక్కని భావంతో అందరికీ ఒకే రకమైన యూనీఫాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రరమంలో మీరా సాహెబ్, ప్రశాంతి, సంజీవరావు, శ్రీనివాసరావు, ధరావత్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల సంబురాలు



జూలూరుపాడు, జూన్ 12 - ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధజనేత నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నాయకులు సంబురాలు జరుపుకున్నారు. బాణసంచాలు కాల్చిస్వీట్లు పంపిణీ చేశారు. కార్యకర్తలు, అభిమానులు స్వీట్లు పంచుకున్నారు. మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్‌రోడ్ వద్ద, దివంగత మహానేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## బడిబాటను ప్రారంభించిన ఎంపీపీ

లక్ష్మీదేవిపల్లి, జూన్ 12 - ప్రభాతవార్త:





తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ భూక్యా సోనా ముఖ్య అతిథిగా పాల్గొని బడిబాటలో విద్యార్థులకు పాఠ్య పుసనతకాలను, యూనీఫారాలను అందజేశారు. బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల భారం నుంచి మంచి విద్యను పొందేందుకు ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ శౌరి ఇన్నయ్య, వివేకానంద యూత్



అధ్యక్షుడు లగడపాటి రమేష్, భవిత టీచర్లు జానకీ, స్వప్న, పేరెంట్ టీచర్ కల్యాణి, ఉపేందర్, సుశాంత్, రాజు, వెంకటేశ్వర్లు, డాక్టర్ చాంద్ పాషా, మాధవి, స్రవంతి, అనూష, శిరీష, సాంబయ్య, వరలక్ష్మీలు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి రూ.2 కోట్లు కేటాయింపు

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



చంద్రుగొండ, జూన్ 12 - ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి మంజూరైన రూ.2 కోట్లను పాఠశాలల అభివృద్ధికి కేటాయించిట్లు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను మొదటి ప్రాధాన్యత విద్యకు, రెండో ప్రాధాన్యత వైద్యానికి, మూడో ప్రాధాన్యత మౌలిక వసతుల కల్పనకు ఇస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. విద్యార్థులు సమయం వృధా చేయకుండా బాగా చదువుకోవాలని అన్నారు. చంద్రుగొండలోని జెడ్పీ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజ్యా నాయక్, సారేపల్లి శేఖర్, కృష్ణారెడ్డి, శివప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం వజీద్ పాల్గొన్నారు. గత ఏడాది పదో తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు మెమోంటోలు అందజేశారు.

## బడిబాటలో పాల్గొన్న కలెక్టర్ ప్రియాంక ఆల



చుంచుపల్లి, జూన్ 12 - ప్రభాతవార్త:

మండలంలోని విద్యానగర్ పంచాయతీలోని విద్యానగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలనే ఎన్నుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉచిత విద్యను అన్ని కూడా మీకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఎకునకవ అనుభవం కలిగి నిష్ణాతులైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు. కావున ప్రతీ



ఒక్కరూ మీ మీ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని కోరారు. తదుపరి పిల్లలందరికీ కూడా పాఠ్య పుస్తకాలు యూనీఫాంలు అన్ని కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవో రవీంద్రనాథ్, డీఈవో వెంకటేశ్వర చారీ, తహసీల్దార్ కృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ఎంపీడీవో వీడీవీ అశోక్ కుమార్, ఎంపీవో గుంటి సత్యనారాయణ,కార్యదర్శి సంజీవరెడ్డి, హెచ్‌ఎంలు, టీచర్లు పాల్గొన్నారు.

## మైనింగ్ చివరిసంవత్సర విద్యార్థులకు అవకాశం

కొత్తగూడెం సింగరేణి, జూన్12 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీ ఉద్యోగానికి బిటెక్ (మైనింగ్) ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అవకాశాన్ని కల్పిస్తూ సవరణ చేసినట్లు సంస్థ జీఎం పర్సనల్, వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ బీఆర్.దీక్షితులు తెలిపారు. ఆసక్తిని కలిగిన అభ్యర్థులు ఈనెల 13 నుంచి 19వరకు సంస్థ వెబ్‌సైట్‌లో దరఖాస్తులను సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను వీక్షించాలన్నారు.




### చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## జయశంకర్ బడిబాటలో పాల్గొన్న కలెక్టర్



కొత్తగూడెం కలెక్టరేట్, జూన్12 - ప్రభాతవార్త:

ప్రభుత్వ విద్యాలయాల ప్రమాణాలను పెంచడానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం పాల్వంచ మండలం ప్రశాంతినగర్, లక్ష్మిదేవిపల్లి మండలం కొత్తూరు, గొల్లగూడెం, చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూపదుస్తులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వేసవి సెలవుల అనంతరం విద్యార్థులు పాఠశాలలకు రావడంతో పండుగ వాతావరణం నెలకొందన్నారు. జిల్లాలో పాఠశాలల్లో చేపట్టిన పనులకు నిధులను మంజూరు చేశామని, త్వరలో అన్ని పనులను పూర్తి చేస్తామన్నారు. విద్యార్థికి అవసరమైన అన్ని సదుపాయాలను పాఠశాలల్లో ఉచితంగా కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ అధ్యక్షుడు కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, డీఆర్‌డీఓ విద్యాచందన, ఆర్డీవో మధు, డీఈవో వెంకటేశ్వరాచారి, మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామి, తహసిలార్దర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంపీపీలు, పాల్గొన్నారు.

**- డీఈకి షోకాజ్‌నోటీసు**

పాల్వంచ మండలం ప్రశాంతినగర్‌లో స్థానికులు తాగునీటి సరఫరా కావడం లేదని ఇచ్చిన ఫిర్యాదుపై కలెక్టర్ స్థానిక గృహాన్ని సందర్శించి తాగునీటిపై ఆరా తీశారు, నీరు సరఫరా కావడం లేదని స్థానికులు పేర్కొన్నారు. మున్సిపల్ డీఈ నీటిని సరఫరా చేస్తున్నట్లు వివరణ ఇవ్వడంతో షోకాజ్ నోటీసును ఇవ్వాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు.

## జలవిద్యుత్ ఉత్పత్తిపై సమీక్షా సమావేశం



కొత్తగూడెం సింగరేణి, జూన్12 - ప్రభాతవార్త:


వినియోగంలో లేని ఉపరితల గనుల నుంచి జలవిద్యుత్ ఉత్పత్తికి ప్రయోగాత్మకంగా చర్యలు చేపడుతున్నట్లు సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్‌ఎం) డి.సత్యనారాయణ అన్నారు. బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో 'పంప్డ్ స్టోరేజ్ హైడెల్ ప్రాజెక్టు' పై టాటా కన్సల్టెన్సీ ఇంజినీర్లు బృందం సమర్పించిన సాధ్యసాధ్యాల నివేదికపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ మాట్లాడుతు మూసివేసిన ఉపరితలగనులు (ఓసీల్లో) జలవిద్యుత్‌ను ఉత్పత్తికి ఇల్లెందు ఏరియాలోని జవహర్‌ఖని ఉపరితలగనిలో ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. సౌరవిద్యుత్‌ను వినియోగించి నీటిని లిఫ్ట్ చేస్తూ జలవిద్యుత్ ఉత్పత్తి చేయడం ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యమన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే వ్యయం, లాభనష్టాలను అంచనా వేసే పనిని టాటా కన్సల్టెన్సీ బృందానికి ఇచ్చామన్నారు. అనంతరం టాటా ఇంజినీర్ల బృందం పంప్డ్ స్టోరేజ్ హైడెల్ ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను వీక్షంచారు. ఈ కార్యక్రమంలో జీఎం(సీపీపీ) రవికుమార్, జీఎం(ఈఅండ్ ఎం) జానకిరామ్, జీఎం(సర్వే) ఎండీ.జైనలుద్దీన్, ఈఅండ్‌ఎం పీపీడీ ఎన్‌వీకే.విశ్వనాథరాజు, వీడియో కాన్ఫరెన్స్‌లో ఇల్లెందు ఏరియా జీఎం జాన్‌ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మోగిన బడిగంట



*ఆళ్లపల్లి జూన్ 12ప్రభాతవార్త:*

మండలంలో వేసవిసెలవలు అనంతరం బుదవారం పాఠశాలలో బడిగంట మోగింది పాఠశాలలో పండగ వాతవరణం మొదలైయింది. ఆనందోత్స వాలతో విధ్యార్ధులు బడిబాట పట్టారు. తొలిరోజునే పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎంపీపి కొంద్రు మంజుబార్గవి జెడ్‌సీటీసి కొమరం హనుమంతు వైస్‌ఎంపీపి రేసుఎల్లయ్య ఎంపిడీఓ రమాదేవి విధ్యార్ధులకు పాఠ్యపుస్తకాలు పంపీణి చేశారు. ఉపాధ్యాయులు



ప్రజాప్రతినిదులకు శాలవాలతో ఘణసన్మానం చేశారు. అనతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లి తండ్రులుపిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విధ్యార్ధులకే ప్రభుత్వ ఉద్యోగ ఆవకాశాలలో వారికే అవకాశం ఉంటుందని విద్యార్థులు ఈ సారి పదిలో వందశాతం ఊత్తీర్ణత సాదించారని వారన్నారు. అమ్మ ఆదర్శపాఠశాలలో విధ్యార్ధులకు కావల్సి న మౌలిక వసతులు కల్పించారని ప్రవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలో ఆన్నివసతులు ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బత్తిని శ్రీనువాస్ వైద్యదికారి రేవంత్, పాయం నర్సి ంహరావు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## పవన్ కల్యాణ్‌ను కలిసిన విజయలక్ష్మీ

*కొత్తగూడెం అర్బన్, జూన్ 12 - ప్రభాతవార్త:*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జనసేనపార్టీ అధినేత కొణిదెల పవన్ కల్యాణ్‌ను జనసేన పార్టీ నాయ ుకు ురాలు, వీరాభి మాని విజయలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున 21 స్ధానాల్లో ఐోటీ చేయగా 21 స్ధానాలు గెలుపొందిన పార్టీ వంద శాతం విజయంసాధించిన రాజకీయ పార్టీగాఅరుదైన రికార్డును సొంతం చేసుకున్న ఘనత జనసేన పార్టీక దక్కుతుందని అన్నారు. కూటమి అభ్యర్థుల విజయాల్లో పవన్‌కల్యాణ్ పాత్ర మరువలేనిదని, రాష్ట్ర ప్రజలకు సుపరిపాలనను అందించాలని ఆమె కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు పంపిణీ



*కొత్తగూడెం అర్బన్, జూన్ 12 - ప్రభాతవార్త:*

రామవరం 2 ఇంక్లైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించారు. చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని దుస్తులు, పుస్తకాలు అందించారు. పిల్లలు ప్రతీ రోజు బడికి రావాలని న్నారు. ఈ కార్యక్రమంలో మధుసూధన్‌రావు, శివరామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో మంచినీటి ఎద్దడిని నివారించే చర్యలు చేపట్టాలి: కొత్వాల



*పాల్వంచ టౌన్, జూన్ 12 - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణంలో మంచినీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, అధికారులు తాగునీటి ఎద్దడిని నివారించేలా చర్యలు చేపట్టాలని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మున్సి పాలిటీ పరిధిలోని పాత పాల్వంచలోని కొన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయక నీటి సరఫరా కావడం లేదని మహిళలు కొత్వాల వద్ద చెప్పగా ఆయన పాత పాల్వంచలో పర్యటించారు. మిషన్ భగీరథ అధికారులను ఆ ప్రాంతానికి పిలిపించి మాట్లాడారు. సక్రమంగా నీటి సరఫరా చేయకపోవడం వల్ల ప్రజలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ సూపర్‌వైజర్ వెంకటేష్, మున్సి పల్ వాటర్ సప్లై ఆపరేటర్ యూసబ్, స్థానికులు రెహమాన్, ఎస్‌కే ఖాజామొయినుద్దీన్, సోములపల్లి శ్రీదేవి, గడ్డికొప్పుల తిరుపతమ్మలు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: కలెక్టర్



*పాల్వంచ, జూన్ 12 - ప్రభాతవార్త:*

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం పాఠశాలల ప్రారంభోత్స వం కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మండలం ప్రశాంత్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ ప్రియాంక ఆల పాల్గొన్నారు. అక్కడ ప్రజలు కలెక్టర్‌తో తమకు తాగునీరు సరఫరా చాలా కాలం నుంచి అందడం లేదని ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే మున్సి పల్ డీఈ మురళీకృష్ణను వివరణ కోరగా... తాగునీరు సరఫరా చేస్తున్నామని వివరణ ఇచ్చారు. కలెక్టర్ దగ్గరలోని ఇంటిలోకి వెళ్లి అక్కడ కుళాయిని తిప్పి మంచినీరు వస్తుందా లేదా అని పరిశీలించి ప్రజలను అడిగారు. సరఫరా జరగడం లేదని తెలిపారు. తాగునీరు రావడం లేదని నిర్ధారించివెంటనే డీఈకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ విద్యాచందనను ఆదేశించారు.

## విద్యార్థులకు ఘన స్వాగతం పలికిన కలెక్టర్



*పాల్వంచ, జూన్ 12 - ప్రభాతవార్త:*

పండుగ వాతావరణంలో విద్యార్థులకు కలెక్టర్ ప్రియాంక ఆల ఘన స్వాగతం పలికారు. బుధవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో కలెక్టర్ ప్రత్యేకంగా బడిబాటలో పాల్గొన్న పాల్వంచ ప్రశ్యాంత్‌నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో జరిగిన బడిబాటలో పాల్గొని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సి పల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, డీఆర్‌డీవో విద్యాచందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారీ తదితరులు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## ఒప్పంద ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

*కొత్తగూడెం సింగరేణి, జూన్12 - ప్రభాతవార్త:*

భద్రాచలం శిశుగృహాలో పలు ఒప్పందఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమశాఖ తెలిపింది. ఆసక్తిని కలిగిన అభ్యర్థులు జూన్13నుంచి 19తేదీలోగా దరఖాస్తులను కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు

ఉద్యోగాల వివరాలుః

- పార్ట్‌టైమ్ డాక్టర్ ఖాళీలు ః 1, ఎంబీబీఎస్‌ను పూర్తి చేసి ప్రిడియాటిక్‌లో స్పెషలైజేషన్‌ను కలిగి ఉండాలి. వయస్సు 35 -45 యేళ్ల మధ్య ఉండాలి. రెగ్యులర్, ఎమర్జెన్సీ సమయాల్లో శిశుగృహాను సందర్శించాలి. రూ.12,675 చెల్లిస్తారు.
- ఆయా (మహిళా) 10వతరగతి లేదా ఇంటర్మీడియట్ వయస్సు 25 - 45 సంవత్స రాలు, పిల్లల సంరక్షణలో అనుభవం ఉండాలి వేతనం రూ.7,999 చెల్లిస్తారు.
- డాటా అనలిస్ట్ డిగ్రీ(ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్, గణితం) సంబందితరంగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి వయస్సు 25-35 సంవత్స రాలుగా ఉండాలి. వేతనం రూ.18,536.
- అకౌంట్స్ అసిస్టెంట్ డిగ్రీ(అకౌంట్స్ సబ్జెక్టుగాసంబందిత విభాగంలో డిగ్రీ లేదా డిప్లొమో ఇన్ అకౌంట్స్, కనీసం మూడేళ్ల అనుభవం ఉండాలి వయస్సు 25-35 సంవత్స రాలుగా ఉండాలి వేతనం రూ.20వేలను చెల్లిస్తారు.

## వాసవీ, వనిత క్లబ్ సభ్యులకు అవార్డులు



*పాల్వంచ, జూన్ 12 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని శ్రీలక్ష్మి బ్యాంకెట్ హాల్‌లో వాసవీ క్లబ్, వనిత క్లబ్ జోన్ చైర్మన్ జూలూరి మణి వాసవీ క్లబ్ జిల్లా నాయకులు జూలూరి మల్లేష్‌ల ఆధ్వర్యంలో జోన్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డులు ఇవ్వడం జరిగింది. కొత్తగూడెం వాసవీ క్లబ్, వనిత క్లబ్ వారికి పాల్వంచ వాసవీ క్లబ్ వనిత క్లబ్ వారు చేసిన సేవలను గుర్తించి వార్డులు అందించారు. వారిని సన్మానించారు. క్లబ్ అంతర్జాతీయ ఉపార్ఘుధ్యక్షుడు గంగిశెట్టి జగదీష్‌కుమార్ పాలొనగని సన్మానించారు. జిల్లా కన్వీనర్ చలువాది ప్రకాష్, తాటికొండ సురేష్, పెండ్యాలరోజాలక్ష్మిలు మాట్లాడుతూ... ఎక్కడైతే వాసవీ క్లబ్స్ ఉంటాయో అక్కడ సేవా కారర్యక్రమంలో చాలా విరివిగా జరుగుతాయని, ఎవరికీ ఏ ఆపద వచ్చినా తాము ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ చలువాది రాజ్యలక్ష్మి, పాల్వంచ వాసవీ క్లబ్ అధ్యక్షుడు గూడెపు శ్రీనివాస్, మహాంకాళి సాయి, ఉమాశంకర్, వాసవీ, వనిత క్లబ్ అధ్యక్షురాలు గుబ్బ దుర్గ, శ్యామల, స్వాతి, స్వప్న, వనజ, ఇందిరా, సుష్మ, గుబ్బ భార్గవి, మనోహర్, సందీప్, వీరబాబులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



**కారేపల్లి, జూన్ 12, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని దుబ్బతండా ఎంపీటీసీ దారావత్ పాండ్యానాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని కొత్త కమలాపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాండ్యానాయక్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అందరికీ విద్య అందించాలనే లక్ష్యంతో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలలో విద్యార్థులు అధికంగా చేరే విధంగా చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. దీంతో పాటుగా పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పాఠశాలలో ఉండే ప్రతి విద్యార్థిని తమ కొడుకులా భావించి చదువుతోపాటు విద్యాబుద్దులు నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్మదా, పాఠశాల ఉపాధ్యాయులు తదతరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట





**కారేపల్లి, జూన్ 12, ప్రభాతవార్త :**

కారూపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో శ్రీ కోట మైసమ్మ అమ్మవారి ఆలయం వద్ద యాదవ మహారాజుల ఆరాధ్య దేవత గంగమ్మతల్లి విగ్రహాన్ని బుధవారం శ్రీ కోట మైసమ్మ అమ్మవారి ట్రస్ట్ చైర్మన్ డా॥ పరస పట్టాభి రామారావు చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. పూజారి కొత్తలంక కైలాష్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఈ సందర్భంగా డా॥ పరస పట్టాభి రామారావును ఉసిరికాయలపల్లి యాదవ సంఘం నాయకులుఏ జాల సాంబయాదవ్, గడ్డం వెంకటేశ్వర్లు, రెడ్డబోయిన తిరుపతిరావు, దాసరి మల్లయ్య, రెడ్డబోయిన వెంకటేశ్వర్లు, మండల వెంకన్న, కొమ్ము వెంకన్న, గడ్డం పెద్ద బక్కయ్య, పచ్చిపాల సైదులు, పచ్చిపాల తిరుపతిరావు, రెడ్డబోయిన రవి, రాచబండి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## వేసవి ఉచిత కరాటే శిక్షణ ముగింపు



**వైరా, జూన్12,ప్రభాతవార్త:**

భద్రాద్రి మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే3న ఉచిత కరాటే శిక్షణ ఎస్సై భాగ్యరాజ్‌చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. వైరా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన కార్యక్రమంలో భద్రాచలం తెలంగాణ సీనియర్ కరాటే మాస్టర్ జి.శేఖర్ పాల్గొన్నారు. శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ ఈ సదావకాశాన్ని బాలబాలికలు అందరూ వినియోగించుకొని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని స్పోర్ట్స్‌పై అవగాహన కల్పించుకోవాలని ఉద్దేశనయంతో ఉచితంగా ఈ శిఓణా కార్యక్రమాన్ని వైరా పట్టణ సీనియర్ కరాటే ఇన్‌స్టిట్యూట్ జి.రఘు మాస్టర్ వేసవి సెలవుల్లో నెల రోజులపాటు కరాటే శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు నెల రోజులు పాటు శిక్షణ పూర్తయిన అనంతరం వైరా వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫణితి సైదులు, టీచర్ రాంబాబు చేతుల మీదుగా విద్యార్థులకు కరాటే సర్టిఫికెట్లు ఇవ్వడం

## ఆర్థిక సాయం అందజేసిన ఎంపీటీసీ దంపతులు



**కారేపల్లి, జూన్ 12, ప్రభాతవార్త :**

సింగరేణి మండల పరిధిలోని మాధారం గ్రామంలోని బేడి బుడగ జంగాల కాలనీలో శ్రావణి అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాదారం ఎంపీటీసీ దంపతులు భాగం రూప నాగేశ్వరరావు బుధవారం శ్రావణి భర్త పస్తం సురేష్‌కు రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శ్రావణికి నివాళులర్పించి సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలని, కష్టనష్టాలలో అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గుర్రం నర్సయ్య, తన్నీరు శేఖర్, గుర్రం కిట్టు, కొండపల్లి రామనర్సయ్య, భూతం దర్గయ్య, భూతం రామచందర్, కొండపల్లి వెంకన్న, పస్తం సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో బడిబాటలో విద్యార్థులు



**కారేపల్లి, జూన్ 12, ప్రభాతవార్త :**

చదువుతోనే మనిషికి ఉన్నతమైన భవిష్యత్ ఉంటుందని శాంతినగర్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామ నాయక్ అన్నారు. శాంతినగర్ ఆశ్రమ పాఠశాల యందు బడిబాటలో విద్యార్థులు ఉపాధ్యాయులచే ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో నూతన అడ్మిషన్‌లను తీసుకున్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తాయని, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అయితే ఇంటర్, డిగ్రీ చదివిన వారే పాఠాలు బోధిస్తారని , ప్రభుత్వ పాఠశాలల్లో బీఈడి చదివిన వారు బోధిస్తారన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. 5సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాడులు ఉంటారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**కారేపల్లి, జూన్ 12, ప్రభాతవార్త :**

పాఠశాల పునః ప్రారంభం ప్రొఫేసర్ జయశంకర్ బడిబాటలో



బుధవారం మండల కేంద్రమైన సింగరేణి గ్రామ పంచాయితీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాల పునః ప్రారంభ నేపథ్యంలో గతంలో కంటే ఎక్కువగా విద్యార్థుల సంఖ్య ఉండే విధంగా ఉపాధ్యాయులు చూసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన ఉండాలని విద్యపై ప్రత్యేక శ్రద్ద కనబరిచి విద్యార్థులను భవిష్యత్ తరాల ఆశాజ్యోతిగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఇప్పటికే పాఠశాలలకు పాఠ్య, నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని ,పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, ఎంపీడీవో జి సురేందర్, కార్యదర్శి యాకలక్ష్మీ, సూపరిం డెంట్ రమేష్, ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, శ్యామల, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రామాలయంలో సుబ్రహ్మణ్యస్వామి హోమం



**కారేపలి, జూన్ 12, ప్రభాతవార్త :**

సింగరేణి మండలం మాదారం గ్రామంలో గల రామాలయం నందు సుబ్రమణ్యస్వామి హోమం బుధవారం నిర్వహించారు. ఎంపీటీసీ రూప నాగేశ్వరరావు దంపతుల కుమారుడు సౌమిత్‌చే ఈ హోమం నిర్వహించారు. ఆలయ పూజారి సురేష్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామిని పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలుపుతూ సుబ్రహ్మణ్య భగవానుని ఆరాధించడంలో మొదటి అతి ముఖ్యమైన ప్రయోజనం కుజ లేదా మాంగళిక దోషాల పరిష్కారం అవుతాయన్నారు. ఈ హోమం నిర్వహించే వారికి భగవంతుడు అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని ఇచ్చే గురువుగా పరిగణించబడ్డాడన్నారు. అతను తీవ్రమైన అనారోగ్యాలను తొలగిస్తాడు, మంచి ఆరోగ్యం బలాన్ని ఇస్తామన్నారు. అడ్డంకులు ప్రమాదాల నుండి రక్షింపబడతారన్నారు. సుబ్రహ్మణ్య షష్టి అనేది శివుడు, పార్వతి కుమారుడైన లార్డ్ సుబ్రహ్మణ్యడుకి అంకితం చేయబడిన హిందూ పండుగ అని అన్నారు. ఇది మార్గశిర మాసంలో శుక్లపక్షంలో 6వ రోజు (షష్టి) వస్తుందని భక్తులు సుబ్రహ్మణ్య స్వామిని ప్రసన్నం చేసుకోవడానికి అనుగ్రహాన్ని పొందేందుకు ఉపవాసాలు చేస్తారన్నారు. ఈ హోమంలో రనేష్, రైవత్, గుర్రం కిట్టు, చాగంటి అభిలాష్, దొడ్డపూడి గౌతమ్, నిఖిల్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అప్పారావు



**కారేపల్లి, జూన్ 12, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ అనుబంధ సంఘమైన కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన కిలారి అప్పారావు నియమితులైయ్యారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని బుధవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్, కిలారి అప్పారావును నియమిస్తూ, జిల్లా వ్యాప్తంగా కిసాన్ కాంగ్రెస్ సంఘాన్ని బలోపేతం చేయాలని, జిల్లా నలుమూలల అట్టడుగు స్దాయి నుండి కిసాన్ కాంగ్రెస్ నాయకత్వాన్ని బలోపేతం చేయడం ద్వారా సమర్దవంతంగా విధులు నిర్వహించాలని, రైతు సంఘానికి సంబందించిన రోజువారీ సమస్యలపై స్పందిస్తూ వారికి అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాగా తనకు నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అప్పారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల సహకార ప్రభుత్వ సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైరా యూత్ ఉపాధ్యక్షులు ధారావత్ వినోద్ నాయక్, గుగులోత్ భీముడు, మేదరి రాజా, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాత సర్దార్ జలగం వెంగళరావు : ఎమ్మెల్యే డా. రాఘమయి





**సత్తుపల్లి, జూన్ 12, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లిలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు కాంశ్య విగ్రహానికి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్‌లు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాడు సత్తుపల్లి నియోజకవర్గం నుండి గెలుపొంది ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర పరిశ్రమల శాఖా మంత్రిగా పదవులు నిర్వహించి సత్తుపల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు బాటలు వేసిన అభివృద్ధి ప్రధాతగా పేరు గడించారని అదే విధంగా ఉమ్మడి ఖమ్మంజిల్లాలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా విద్య, వైద్య, సాగునీటి, పారిశ్రామిక తదితర రంగాల్లో అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడుగా సర్దార్ జలగం వెంగళరావు నిలిచారని ఆయన ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని ఎమ్మెల్యే డా. రాఘమయి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లగుళ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, పింగలి శామ్యూల్, నాగళ్ల ప్రసాద్, నాగళ్ల నాగేశ్వరరావు, సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కమల్ పాషా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జేవీఆర్ కళాశాలలో :

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సర్గీయ జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1976లో ఆయన పేరుతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడంతో ఈ కళాశాలలో ఎందరో విద్యను అభ్యసించి మేథావులుగా ఉన్నత స్థాయిలో స్థిరపడటానికి సర్దార్ జలగం వెంగళరావుచేసిన కృషి మరువలేనిదని ప్రిన్సిపల్ విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ వీరన్న, డా. శ్రీధర్, శ్రీనివాస్, డా. మాధవి, రవి కుమార్, సుభాషిణి, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, ఆంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

## సిద్దారం బడి బాటలో ఎమ్మెల్యే డా.రాఘమయి



**సత్తుపల్లి, జూన్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా అభివృద్ధికి పెద్ద పీఠ వేసిందని, విద్యార్థినీ, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ కోరారు. సత్తుపల్లి మండలం, సిద్దారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఏ విధమైనటువంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మరియు సొంత గ్రామం యొక్క పేరు నిలబెట్టాలని ఆమె కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గరి నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మరియు వసతి గృహాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా రూ. 2 కోట్ల రూపాయలతో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. బడి బాట కార్యక్రమం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించి జాతీయ గీతాన్ని ఆలపన చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను మరియు స్కూల్ యూనిఫామ్స్‌ను ఎమ్మెల్యే డా. రాఘమయి చేతుల మీదుగా పంపిణీ చేశారు. త్వరలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు బదిలీల ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, కాంగ్రెస్ నాయకులు వల్లగుళ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, ఎంపిడివో నాగేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# సిఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం -సంబరాల్లో దేశం తమ్ముళ్లు





**సత్తుపల్లి, జూన్ 12, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం, జనసేన, బీజేపీ మహా కూటమి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాల్గవ సారి బుధవారం ప్రమాణ స్వీకారం చేయడంతో సత్తుపల్లి తుంబూరు గ్రామంలో తెలుగుదేశం తమ్ముళ్లు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మహా కూటమి తరుపున ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుతో పాటు ఆయన మంత్రి వర్గంలో జన సేన అధినేత పవన్ కళ్యాణ్ మరియు నారా లోకేష్‌లు ప్రమాణ స్వీకారం చేయడంతో దేశం తమ్ముళు బాణా సంచా పేల్చి కేకులు కట్ చేసి మిఠాయిలు పంచారు. తెలుగుదేశం నాయకులు నిమ్మగడ్డ సత్యనారాయణ, నిమ్మగడ్డ కృష్ణమూర్తి, కృష్ణమూర్తి, మోరంపూడి జగన్, కూసంపూడి జగదీష్, దేవరపల్లి సాంబయ్య, కూసంపూడి వీరబాబు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కర్‌రావు, తెలుగు మహిళా నాయకురాలు బొంతు విజయలక్ష్మీ, దేశం నాయకులు పోట్రు రామారావు, భీమిరెడ్డి మురళీరెడ్డి అన్నదానం చేయడం జరిగింది.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## పున ప్రారంభమైన పాఠశాలలు



**వేంసూరు, జూన్ 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలు పున ప్రారంభ కార్యక్రమంలో భాగంగా వేంసూరు జెడ్పిహెచ్ఎస్ మరియు మర్లపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాలలను మామిడి తోరణాలతో అలంకరించి పాఠశాలలోని సరస్వతీదేవి విగ్రహానికి పూల మాలలు వేసి భక్తి శ్రద్దలతో



పూజించుకోవడం జరిగింది. అనంతరం వేంసూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థినీ, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడలు, విద్యా సంబంధ పోటీలలో ముందంజలో ఉంటూ రాష్ట్రానికి మరియు దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది.

## రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలి

**తల్లాడ, జూన్ 12, ప్రభాతవార్త**



మండల పరిధిలోని తల్లాడ, మిట్టపల్లి గ్రామాల్లో సత్తుపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు యు. నరసింహారావు పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ఎవరైనా విత్తనాలు, పురుగు మందులు, ఎరువులను ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని, రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, పిఓఎస్ మెషిన్ ద్వారానే ఎరువుల విక్రయాలను జరపాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, తల్లాడ క్లస్టర్ ఏఈఓ కె. గురుమూర్తి, మిట్టపల్లి క్లస్టర్ ఏఈఓ డి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వాగతం పలికిన గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు



*కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం టేకులతండా జీపీఎస్ పాఠశాలలో పునః ప్రారంభ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా
కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఘనంగా



స్వాగతం పలికారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సపావట్ బుజ్జి సమక్షంలో ప్రధానోపాధ్యాయురాలు యాస రాజేశ్వరి అధ్యక్షతన ఉపాధ్యాయులు సపావట్ కిషన్ నాయక్, మాలోతు రాజా నాయక్, పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో జరిగే విద్యా విధానం, సంక్షేమం, పౌష్టికాహారం, ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు ప్రణాళికను వారి పేరెంట్స్ కు ,గ్రాస్తులకు వివరించారు. అదే విధంగా ఉచితంగా అందిస్తున్న సంక్షేమ ఫలాల గురించి సపావట్ కిషన్ వివరించారు. ఉచిత ఏకరూప దుస్తులను, పాఠ్యపుస్తకములను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది భారతి, రమాదేవి, ప్రమీల, యువకులు, గ్రామ నాయకులు పాల్గొని పాఠశాల పునః ప్రారంభోత్సవంను విజయవంతం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య



*కామేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*
తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోటు పుస్తకాలను కామేపల్లి మండలం గరిడేపల్లి పాఠశాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, మెరుగైన విద్య అందించబడుతుందని, అదే విధంగా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ ధరావత్ హాచిమి, మాజీ సర్పంచులు ధరావత్ రాంజీ నాయక్, బోడ రాంజీ, గ్రామస్తులు బట్టు రాంజీ, పంచాయితీ సెక్రటరీ మాలోత్ రాజ్‌కుమార్, జర్పల దేవసింగ్, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రారంభంను పురస్కరించుకుని బుధవారం ఆచార్లగూడెం ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు నోట్ పుస్తకాలను, ఏకరూప దుస్తులను ఆమె పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆచార్లగూడెం ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అన్నమ్మ, ఉపాధ్యాయులు ఎస్‌కే. నవాబుపాషా, సునీత, రామలక్ష్మి, పార్వతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ సుభద్ర, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలో విద్యార్థులు చేరండి

*నేలకొండపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరి నాణ్యమై విద్యను పొందాలని నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న
వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో మామిడి వెంకన్న మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం లోని నాలుగు మండలాల విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి 54 గదులతో డిగ్రీ కళాశాలను నిర్మించిందని ఆయన చెప్పారు. విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలతో ప్రభుత్వం ఇక్కడ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు. బాలురు, బాలికలకు ప్రత్యేకంగా హస్టల్ సౌకర్యం ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్‌ను కలిసిన గోపీ గౌడ్



*తల్లాడ, జూన్ 12, ప్రభాతవార్త*
కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్‌ను గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ బీసీ సెల్ అధ్యక్షులు రావుల గోపి గౌడ్ కలిశారు. బుధవారం వైరాలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. అదే విధంగా ఇటీవల నామినేటెడ్ పదవి పొందిన నూతి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డా పుల్లయ్య తదితరులున్నారు.

## తల్లిదండ్రుల కల నెరవేర్చిన కుమార్తె

*కల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త*
మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యద్దనపూడి పూజ అత్యధిక సాంద్ర పద్ధతిలో మామిడి సాగుపై పరిశోధన చేయగా పిహెచ్‌డి పట్టాను రాష్ట్ర గవర్నర్ రాధా కృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యద్దనపూడి నాగేశ్వరులు - శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె పూజ తన ప్రాథమిక విద్యను అదే ఊరిలోని ప్రభుత్వ పాఠశాలలోను, 6-10వ తరగతి వరకు కల్లూరు గీతాంజలి పాఠశాలలో పూర్తి చేసి, ఇంటర్ శ్రీ చైతన్య కళాశాల నందు అభ్యసించి తెలంగాణ రాష్ట్ర ఉద్యాన కళాశాల రాజేంద్ర నగర్, హైద్రాబాద్‌లో సీటు సాధించి డిగ్రీ, పిజి, పిహెచ్‌డి పూర్తి చేశారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన యూనివర్శిటి ప్రొఫెసర్ డా.ఏ. కిరణ్‌కుమార్ నేతృత్వంలో అత్యధిక సాంద్ర పద్ధతిలో మామిడి సాగుపై పరిశోధనలు చేశారు. ఈ పద్ధతిలో పండ్లను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపే అంశంపై పిహెచ్‌డి పట్టా పొందారు. పూజా మాట్లాడుతూ



ఉన్నత విద్యను అభ్యసించడానికి సహకరించిన తల్లిదండ్రులకు, శ్రీ కొండ లక్ష్మణ్ యూనివర్శిటీ అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పూజా అదే యూనివర్శిటిలో బోధన సిబ్బందిగా పనిచేస్తున్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి



*నేలకొండపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి భవిష్యత్‌కు పునాదులు వేయాలని నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్థానిక ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రారంభంను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను వారు పంపిణీ చేసారు. ప్రయివేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతి సౌకర్యాలు ఎక్కువగానే ఉన్నాయని వారు చెప్పారు. అర్హత కల్గిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను విద్యార్థులకు భోదించనున్నట్లు వారు చెప్పారు. ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు రుచికరమైన ఉచిత మధ్యాహ్నం భోజనంను విద్యార్థులకు అందిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి-1, 2, 3వ ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, శీలం వెంకటలక్ష్మి, మండల ఐకేపి ఏపిఎం బి.అశోకరాణి, ఏపివో మంగమ్మ, సింగారెడ్డిపాలెం ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించండి



*నేలకొండపల్లి, జూన్ 12 ప్రభాతవార్త:*
గత ఆరు నెలలుగా గ్రామ పంచాయతీ కార్మికులకు చెల్లించాల్సిన వేతనాల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టియు అనుభంద గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇందు కోసం జిల్లా కలక్టర్ స్పెషల్ గ్రాంట్ ఫండ్ నుంచి కార్మికుల వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. ఈ మేరకు బుధవారం ఐఎఫ్‌టియు అనుభంద గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్యను కల్సి వినతిపత్రం అందచేసారు. అనంతరం పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్య ం చేయడం తగదని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన చెప్పారు. సమానపనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ కార్మికల వేతనాలను వెంటనే చెల్లించకపోతే పెద్దఎత్తున ఆంధోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కే.రహిమతుల్లా, అక్బర్, ఉపేందర్, వీరబాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ





## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

## అట్టహాసంగా పాఠశాలల పున: ప్రారంభ మహోత్సవం

**ఖమ్మం, విద్యావిభాగం, జూన్ 12, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటిరోజే పిల్లలకు దుస్తులు, పంపిణీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇందన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఎన్ఎస్ కెనాల్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పున: ప్రారంభ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యాభివృద్ధికి బడ్జెట్లో ఎన్ని నిధులైన కేటాయిస్తామని ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, బాలల బంగారు భవిష్యత్తుపై రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే నిర్లక్ష్య ధోరణి ఉండేదని, ఆ ధోరణి నుండి ఇష్టమని భావన ప్రజల్లో కలిగే విధంగా ప్రభుత్వ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి కావాల్సిన తరగతి గది, త్రాగునీరు, టాయిలెట్ రన్నింగ్ వాటర్‌తో సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, యూనిఫామ్ సరైన సమయంలో అందిస్తే మంచి ఫలితం ఉంటుందని పాఠశాల తెరిచిన రోజునే అందేలా కార్యచరణ చేశామన్నారు. ఇంగ్లీష్‌మీడియంను బాగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు తెలిపారు. విద్యా వ్యాప్తిలో భాగంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో పాఠశాలలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తామన్నారు. ఆనాటి యూపిఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో తీసుకువచ్చిన విద్యాహక్కుచట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తున్నట్లు ఆయన అన్నారు. మారుతున్నకాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నైపుణ్యాన్ని పెంపొందించుకో వాలన్నారు.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. విద్యపై ఎంత ఖర్చైన ప్రభుత్వం వెనుకాడదని అన్ని ప్రభుత్వపాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పన చేస్తుందని అన్నారు. 2వేల కోట్ల నిధులతో మిగిలిన సగం పాఠశాలలకు వసతుల కల్పన చేసి కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతామని అన్నారు.పేద పిల్లలే అగ్రస్థానంలో ఉండేలా విద్యాశాఖకు సంబంధించి ఎక్కడా లోటు లేకుండా చేస్తామన్నారు. మెగా డిఎస్సీద్వారా సుమారు 10వేల పోస్టుల భర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారుల విధుల నిర్వర్తించాలని అన్నారు. అనేక కష్టాలున్న ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలల్లో ఆధునిక విద్య, ఆధునిక వైద్యం అందేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు.

జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ పాఠశాలలు పున: ప్రారంభంనాడే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడం చాలా హర్షించదగ్గ పరిణామమని అన్నారు. విద్యార్ధుల యూనిఫామ్ మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయించామన్నారు. కటింగ్, కాజా బటన్ మిషన్ల పట్ల మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు ఆయన తెలిపారు. యూనిఫామ్ మంచి నాణ్యతతో ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో బోధన చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం





## రూ.690.52కోట్లతో ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం

## మున్నేరువాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, జూన్ 12, ప్రభాతవార్త:**
దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం వరకుయుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి దానవాయిగూడెం వద్ద మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నుండి ఖమ్మం, పాలేరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీతీరం వెంబడి ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. రూ.690.52కోట్ల వ్యయ అంచనాలతో నదికి కుడివైపు 8.5 కి.మీ, ఎడమ వైపు 8.5 కి.మీ మేర మొత్తం 17 కి.మీ ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు ఈ వాల్ ఎత్తు గరిష్టంగా 11 మీటర్లు, కనిష్టంగా 6 మీటర్లు వుండనున్నట్లు ఆయన అన్నారు. ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే నాలుగు నెలల సమయం వృదా అయినట్లు, ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. రెవిన్యూ అధికారులు మున్నేరుకు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ ప్రవేటు భూములను సర్వే చేపట్టి, ప్రైవేటు భూముల సేకరణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని మంత్రి తెలిపారు. గోళ్లపాడు ఛానల్ ఇన్ లెట్ ఎక్కడ చేశారో చూసి అదే మాదిరిగా డ్రైన్ వాటర్ ఇన్ లైట్ చేయాలన్నారు. ప్రారంభ పాయింట్, ఎండింగ్ పాయింట్‌లను గుర్తించి సైడ్‌డ్రైన్‌ల నిర్మాణ పనులను చేపట్టాలని, తద్వారా మురికి నీరు మున్నేరులో చేరకుండా ఉంటుందని తెలిపారు. పది రోజుల్లో తిరిగి పనుల పరిశీలనకు రానున్నట్లు పనుల్లో పురుగోతి కనిపించాలని, పనుల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, ఇర్రిగేషన్ మున్సిపల్ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టంగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

## నేను కూడా ఈ పాఠశాలలోనే చదివి డాక్టర్‌ను అయ్యా

## ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
ప్రతి విద్యార్థి ఇష్టంగా చదువుకుని ఉన్నత శిక్షరాలను అధిరోహించాలని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఆకాంక్షించారు. బుధవారం పట్టణంలోని నన్నపనేని మోహన్ జడ్పీహైస్కూల్‌లో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన పాల్గొని మాట్లాడారు. నేను నూడా ఈ స్కూల్‌లోనే చదువుకుని డాక్టర్‌ను అయ్యాను, మీరు కూడా మంచిగా చదువుకుని మంచి స్థాయికి రావాలని విద్యార్ధులను ఉత్తేజపరిచారు. అనంతరం విద్యార్ధులకు బట్టలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. ప్రభుత్వ బడులలో చదువులు, మీ పిల్లల జీవితానికి వెలుగులు నింపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, నర్రా రాము, తాళ్ళపల్లి రమేష్‌గౌడ్, చింతాడి రామకృష్ణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర పాల్గొన్నారు.